https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే సారధ్యంలో చాటింపు


తెలంగాణ దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 18 సంచిక : 26 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ శనివారం,అక్టోబర్,24, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-



టీవీకేలో చేరిన అన్నాడీఎంకే ఎమ్మెల్యేల అనర్హత
పిటిషన్ల విచారణకు.. గడువు విధించిన స్పీకర్

చెన్నై,అక్టోబర్,23: తమిళనాడు సీఎం విజయ్ నేతృత్వంలోని టీవీకేలో చేరిన అన్నాడీఎంకే రెబెల్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై విచారణ ముగించేందుకు అసెంబ్లీ స్పీకర్ ఒక గడువును విధించారు. ఆ ఎమ్మెల్యే అనర్హత వ్యవహారంపై నవంబర్ 17న తుది వాదనలు జరుగనున్నాయి అన్నాడీఎంకే రెబెల్ ఎమ్మెల్యేల అనర్హత విచారణను రెండు నెలల్లోగా ముగించాలని మద్రాస్ హైకోర్టు ఇటీవల స్పీకర్‌ను ఆదేశించింది. ఈ నేపథ్యంలో వారి అనర్హత పిటిషన్లపై విచారణ కోసం స్పీకర్ ఒక షెడ్యూల్‌ను ఖరారు చేశారు. పిటిషనర్లు, ప్రతివాదులు తుది ప్రతివాదనలు, సమాధానాలు, పత్రాలను అక్టోబర్ 26న సమర్పించాలి. ఇరుపక్షాలు తమ రుజువు అఫిడవిట్లు లేదా సాక్ష్యాధారాల అఫిడవిట్లను నవంబర్ 2నసమర్పించాలి. ఇరుపక్షాల సాక్షులను వారి తరపు న్యాయవాదుల సమక్షంలో విచారించేందుకు నవంబర్ 10,11,12 తేదీలను నిర్ణయించారు.నవంబర్ 17నతుది వాదనలను స్పీకర్ వింటారు. ఆతర్వాత తీర్పు వెలువడుతుంది. అయితే తుది తీర్పు వెలువడే తేదీని ఈ షెడ్యూల్‌లో పేర్కొనలేదు. కాగా, సీఎం విజయ్ ప్రభుత్వం బలపరీక్ష సందర్భంగా



25మంది అన్నాడీఎంకే ఎమ్మె ల్యేలు తమ పార్టీ విప్‌ను ధిక్కరించారు. మైనారిటీ టీవీకే ప్రభుత్వానికి అనుకూలంగా వారు ఓటు వేశారు. అయితే వీరిలో 19 మంది అన్నాడీ ఎంకే ఎమ్మెల్యేలు అనంతరం పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. దీంతో వారిపై దాఖలు చేసిన అనర్హత పిటిషన్లను ఆ పార్టీ ఉపసంహరించుకున్నది.

ఢిల్లీలో పాఠశాలలకు బాంబు బెదిరింపులు..
రంగంలోకి పోలీసులు, డాగ్ స్క్వాడ్ బృందాలు

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం ఉదయం రెండు పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. రోహిణిలోని వెంకటేశ్వర్ పబ్లిక్ స్కూల్,మయూర్ విహార్‌లోని సాల్వాన్ పబ్లిక్ స్కూల్‌కు బెదిరింపులు వచ్చాయి. ఉదయం సుమారు 9:37 గంటలకు రోహిణిలో ని వెంకటేశ్వర్ పబ్లిక్ స్కూల్‌కు తొలుత బాంబు బెదిరింపు వచ్చింది. అనంతరం ఉదయం 9:57 గంటలకు మయూర్ విహార్‌లోని సాల్వాన్ పబ్లిక్‌స్కూల్‌కు కూడా ఇలాంటి బెదిరింపే అందింది. పాఠశాల ప్రాంగణాల్లో బాంబులు ఉన్నాయనే సమాచారంతో ఆయా పాఠశాలల యాజమాన్యాలు పోలీసులకు సమాచారం అందించాయి.
సమాచారం అందు కున్నఢిల్లీ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అప్రమత్త మయ్యారు. వెంటనే వెంకటేశ్వర్ పబ్లిక్ స్కూల్, సాల్వాన్ పబ్లిక్ స్కూల్



వద్దకు చేరుకున్నారు. ముందు జాగ్రత్త చర్యగా విద్యార్థులు, సిబ్బందిని పాఠశాలల నుంచి తరలించారు. అనంతరం పోలీసులు, ఫైర్ సిబ్బంది, డాగ్‌స్క్వాడ్ బృందాలు ముమ్మర తనిఖీలు చేపట్టాయి.

యుద్ధ ప్రాతిపదికన
భూములు గుర్తించండి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులకు మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు

- మూడు దశల్లో లక్ష ఫ్లాట్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం- ఈ నెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి సూచన- లాటరీ ప్రక్రియను యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేసి పారదర్శకత పాటించాలని స్పష్టం- లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా పూర్తి హక్కులు కల్పించనున్న సర్కార్

హైదరాబాద్,అక్టోబర్,23: హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో ప్రతిపాదించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం యుద్ధప్రాతిపదికన భూములను గుర్తించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లతో కలిసి ‘క్యూర్’ ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకాల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, క్యూర్ పరిధిలో మూడు దశల్లో మొత్తం లక్ష ఇందిరమ్మ ఫ్లాట్లను నిర్మించనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం కొనసాగుతున్న మొదటి దశతో పాటు, రెండు, మూడవ దశలకు అవసరమైన భూములను త్వరితగతిన సేకరించాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపిక కోసం నిర్వహించే లాటరీ ప్రక్రియను యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేశారు. నగరంలోని పేదలకు వారి నివాస ప్రాంతాలకు, ఉపాధి మార్గాలకు సమీపంలోనే గృహ వసతి కల్పించాలనేదే ఇందిరమ్మ టవర్ల ప్రధాన ఉద్దేశమని మంత్రి వివరించారు. పేదలను నగర శివార్లకు తరలించకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని, పథకం కింద లబ్ధిపొందే వారికి ఫ్లాట్‌పై పూర్తి యాజమాన్య హక్కులతో పాటు, అవిభాజ్య భూమి వాటాను ఎటువంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా అందజేస్తామని



హామీ ఇచ్చారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి శంకుస్థాపనలు జరిగాయని, కొన్ని ప్రాంతాల్లో టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని మంత్రిగుర్తుచేశారు. లబ్ధిదారుల అర్హతలను నిశితంగా పరిశీలించిన తర్వాత బహిరంగ డ్రాల ద్వారా ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే లక్షలాది ఇళ్లను మంజూరు చేసిన ఇందిరమ్మ పథకంలో భాగంగా, పట్టణ ప్రాంత గృహ నిర్మాణానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. గుర్తింపుతో పాటు ఇతర అనుబంధ ప్రక్రియలను వేగవం తం చేసి, ప్రాజెక్టుల నిర్మాణ వేగాన్ని కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.

మహారాష్ట్రను ఒప్పించి తీరాలి

తుమ్మిడిహెట్టి బ్యారేజీ అంశంపై అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

హైదరాబాద్,అక్టోబర్,23: రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ శాఖపై అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో తుమ్మిడిహెట్టి బ్యారేజీ, డిండి, అచ్చంపేట ఎత్తిపోతల ప్రాజెక్టులపై సీఎం అధికారులతో విస్తృతంగా చర్చించారు. సమీక్షలో ప్రధానంగా తుమ్మిడిహెట్టి బ్యారేజీ అంశంపై కీలక నిర్ణయం తీసుకున్నారు. త్వరలో మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు సిద్ధం కావాలని అధికారులను సీఎం ఆదేశించారు. త్వరలోనే చర్చలకు ఆహ్వానిస్తామని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికే హామీ ఇచ్చినట్లు ఈ సమావేశంలో ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీని 152 మీటర్ల ఎత్తున నిర్మిస్తే ఎంత నీటిని తీసుకోవడానికి వీలవుతుందనే అంశంపై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇదే సమయంలో, ఈ ఎత్తు కారణంగా మహారాష్ట్రలో ఎంత మేర భూములు ముంపునకు గురవుతాయనే దానిపై కూడా అధికారులు సీఎంకు పూర్తి వివరాలు అందజేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కనీసం 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందేలా బ్యారేజీ ఎత్తు ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఏది ఏమైనప్పటికీ 152 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మించేలా మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని అధికారులను ఆదేశించారు. ఆ రాష్ట్రంతో చర్చలు జరిపి ఒప్పించేందుకు అవసరమైన అన్నిరకాల నివేదికలను పక్కాగా సిద్ధం చేయాలని, ఇటీవల ఢిల్లీలో జరిగిన



సమావేశాల వివరాలన్నింటినీ ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని సీఎం సూచించారు. తుమ్మిడిహెట్టితో పాటు ఇతర కీలక ప్రాజెక్టుల నీటి కేటాయింపులపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డిండి ప్రాజెక్టుకు 0.5 టీఎంసీల నీటిని కేటాయించాలని అధికారులను ఆదేశించారు. అచ్చంపేట ఎత్తిపోతలకు 01 టీఎంసీల నీరు కేటాయించాలని స్పష్టం చేశారు. ఏదుల రిజర్వాయర్‌కు అదనంగా 0.6 టీఎంసీల నీటిని కేటాయించడంతో పాటు, అవసరమైన పంప్ హౌస్‌లు, పంపుల పనులను చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.


ఎయిరిండియా విమానానికి
తప్పిన ప్రమాదం.. 109 మంది సురక్షితం



హైదరాబాద్,అక్టోబర్,23: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిరిండియా విమానానికి ప్రమాదం తప్పింది. టేకాఫ్ అయిన ఐదు నిమిషాలకే సాంకేతిక సమస్య తలెత్తడంతో పైలట్ అప్రమత్తమయ్యారు. విమానాన్ని తిరిగి విమానాశ్రయానికి మళ్లించి అత్యవసరంగా ల్యాండ్ చేశారు. విమానంలో ఉన్న 109 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.
శుక్రవారం శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన ఎయిరిండియా విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సాంకేతిక లోపాన్ని గుర్తించిన పైలట్..వెంటనే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) అధికారులకు సమాచారం అందించారు. అనంతరం విమానాన్ని వెనక్కి మళ్లించి అత్యవసరంగా ల్యాండింగ్ చేశారు. పైలట్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ప్రయాణికులంతా క్షేమంగా బయటపడ్డారు.

టిబెట్ భూకంపంలో 16 మంది మృతి..

బీజింగ్: టిబెట్‌లో గురువారం రాత్రి భూకంపంసంభవించింది. రిక్టర్ స్కేల్‌పై ఆ తీవ్రత 7గా నమోదు అయ్యింది. ఆ భూకంపం వల్ల 16 మంది మృతిచెందారు. సుమారు 46 మంది గాయపడ్డారు. దాదాపు 339 ఇండ్లు వరకు నేలమట్టం అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. శిథిలాలను తొలగిస్తున్నారు. నాగకు ప్రాంతంలో భూమి కంపించింది. రాజధాని లాసాకు ఈశాన్య దిక్కున ఈ ప్రాంతం ఉన్నది. అనేక ప్రాంతాల్లో రోడ్డు మార్గం దెబ్బతిన్నది. విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. కొండ ప్రాంతాల్లోని గ్రామాలు ఇబ్బందిపడుతున్నాయి. సముద్రమట్టానికి 4800 మీటర్ల ఎత్తులో ఉన్న గ్రామాలకు విద్యుత్తు సరఫరా ఆగిపోయింది.
అయితే చైనా ఆధీనంలో టిబెట్ ఉండడం వల్ల. .అక్కడ నుంచి వస్తున్న వార్తలన్నీ చైనా స్క్రీనింగ్ చేస్తోంది. భూకంప ప్రభావిత ప్రాంతంలో సుమారు 1600 మంది స్థానికులు రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమయ్యారు. 100 ప్రీఫ్రాబ్రికేటెడ్ హౌజింగ్ యూనిట్లు , 3000 టెంట్లను పంపించారు. ఫ్లాష్‌లైట్లు, వింటర్ దుస్తుల్ని తరలించారు. ఆ ప్రాంతం మీదుగా వెళ్లే రైళ్లను ఆపేశారు. జాతీయ రహదారి 317ని



స్వల్పంగా మూసివేశారు. అయితే భూకంపం సంభవించిన ప్రాంతాల్లో రాబోయే రోజుల్లో స్వల్ప స్థాయిలో మంచుకురవనున్నట్లు వెదర్ అధికారులు చెప్పారు. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 10.33 నిమిషాలకు భూకంపం వచ్చింది. సుమారు 18 కిలోమీటర్ల లోతులో భూమి కంపించినట్లు వాతావరణ శాఖ అధికారులు చెప్పారు.

సర్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలో మళ్లీ
మొదలైన ఆందోళనలు.. పలువురు అరెస్ట్



న్యూఢిల్లీ,అక్టోబర్,23:సీఈసీకి, సర్‌కు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళనలు మళ్లీ మొదలయ్యాయి. కొందరు ఆందోళనకారులు శుక్రవారం సర్‌కు వ్యతిరేకంగా కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రధాన కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. సర్ పేరుతో ఓట్లను తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ ర్యాలీ నిర్వహించారు. అయితే, వారిని ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. పలువురు నిరసనకారుల్ని అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం జరిగిన ఆందోళనలో పాల్గొనాల్సిందిగా నిర్వాహకులు సీజేపీ ఫౌండర్ అభిజీత్ దీప్కే సహాపలువురు నేతల్ని ఆహ్వానించారు. పలువురు రైతులు, విద్యార్థులు, పౌర సంఘాల ఆధ్వర్యంలో.. ఢిల్లీలోని సాహిబ్ గురుద్వారా బంగ్లా నుంచి పటేల్ చౌక్ సమీపంలోని ఈసీఐ కార్యాలయం వరకు ఈ ర్యాలీ నిర్వహించాలని భావించారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్‌కు వ్యతిరేకంగా. . అలాగే, ప్రజా స్వామ్యాన్ని పునరుద్ధరించాలి అనే డిమాండ్‌తో ఈ ర్యాలీ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆందోళనకారులు.. హర్ గలి జంతర్ మంతర్.. హర్ గావో జంతర్ మంతర్.. మేరా ఘర్ జంతర్ మంతర్ అంటూ నినదించారు. అయితే, ఆందోళనకారుల్ని ఢిల్లీ పోలీసులు, భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్నాయి. మరోవైపు ఢిల్లీలో ఆందోళ నల్ని అదుపు చేసేందుకు కేంద్ర హోంశాఖ ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇప్పటికే భారీ స్థాయిలో పోలీసులు, ఇతర భద్రతా బలగాల్ని మోహరించిన కేంద్రం.. ఇప్పుడు అదనంగా 273 సీఏపీఎఫ్ కంపెనీలను రంగంలోకి దించింది. అక్టోబర్ 31 వరకు వీరు ఢిల్లీలో సేవలందిస్తారు. ఈ నెల ప్రారంభం నుంచి వీరు ఇక్కడ పని చేస్తున్నారు. ముందుగా అక్టోబర్ 20 వరకే సీఏపీఎఫ్ బలగాల్ని ఉంచాలని భావించారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అక్టోబర్ 30 వరకు ఈ బలగాల్ని మోహరించనున్నారు.

బీజేపీతో పొత్తు ఉండొచ్చు.. ఆప్, కాంగ్రెస్‌లు ప్రత్యర్థులే..
శిరోమణి అకాళిదళ్ నేత సుఖ్బీర్ సింగ్

న్యూఢిల్లీ,అక్టోబర్,23:పంజాబ్‌లో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకునే అవకాశాలున్నాయని శిరోమణి అకాళిదళ్ (ఎస్ఏడీ) అధ్యక్షుడు, మాజీ సీఎం సుఖ్బీర్ సింగ్ బాదల్ వెల్లడించారు. తాము ఎన్‌డీయేలో చేరొచ్చని తెలిపారు. శుక్రవారం పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియాతో సుఖ్బీర్ సింగ్ భేటీ అయ్యారు.సుఖ్బీర్ మీడియాతో మాట్లాడారు. బీజేపీ పేరు నేరుగా ప్రస్తావించకపోయినా.. తమ పార్టీ సిద్ధాంతాలకు దగ్గరగా ఉన్న వారితో కలిసి పని చేసేందుకు సిద్ధమన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఆమ్ ఆద్మీ పార్టీ తమ రాజకీయ ప్రత్యర్థులే అంటూ వ్యాఖ్యానించారు. దీంతో మిగిలి ఉన్నది బీజేపీయే కాబట్టి.. ఆ పార్టీతో పొత్తు పెట్టుకునే అవకాశాలున్నట్లు పరోక్షంగా ప్రస్తావించారు. గతంలో అకాళిదళ్ పార్టీ ఎన్‌డీయే కూటమిలోనే ఉండేది. దీంతో ఈసారి కూడా ఆయన అదే కూటమిలో చేరుతారనే ప్రచారం కొంతకాలంగా



జరుగుతోంది. పం జాబ్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. బీజేపీతో పొత్తు పెట్టుకుని, అధికారం దక్కించుకోవాలని బాదల్ భావిస్తున్నారు. కొన్నేళ్లుగా ఎన్‌డీయేకు దూరంగా ఉన్న ఆయన ఇటీవల ఆ కూటమికి దగ్గరయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు.

నాడు విద్యుత్ సౌధ ధర్నా, నేడు ఇందిరా పార్క్ ధర్నా సొంతింటి కల అమలు అయ్యేంత వరకు ఊరుకోం

12వ వేతన కమిటీ ఏర్పాటుపై బొగ్గు మంత్రి కిషన్ రెడ్డి మౌనం వీడాలి



క్యాతన్ పల్లి(డీకే చాటింపు) కేకే- 5 గనిపై శుక్రవారం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు మన వారి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట్ స్వామి ఆధ్వర్యంలో యూనియన్ సెక్రటరీ కామ్రేడ్ తుమ్మల రాజారెడ్డి కార్మికులను కలుసుకున్న అనంతరం మాట్లాడుతూ గతంలో సంస్థ బకాయిల కోసం విద్యుత్ సౌదా దగ్గర ఏప్రిల్ లో ధర్నా చేసి విద్యుత్ సంస్థలపై ఒత్తిడి తేవడం జరిగిందని ఇప్పుడు అక్టోబర్ 25 ఆదివారం రోజున సి ఐ టి యు ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడాలని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం పాటిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో మరియు ప్రభుత్వ రంగ సంస్థలలో పాటించవద్దని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా చేయనున్నామని దానిలో భాగంగానే సింగరేణి రావాల్సిన బకాయిలు చెల్లించాలని దసరా సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, సింగరేణిలో లేబర్ కోర్సును అమలు చేయవద్దని పెద్ద ఎత్తున ధర్నా చేయనున్నామని కార్మికులందరూ రావాలని కోరారు సిఐటియుగా గత కొన్ని సంవత్సరాలుగా కార్మికులను చైతన్యవంతం చేస్తూ అధికారులను ప్రభుత్వం దృష్టికి పదేపదే తీసుకు వెళ్లడం ద్వారా నేడు సొంతింటి కలపై ప్రభుత్వం తరపున ప్రకటన వచ్చిందని ప్రకటనతోనే ఆగకుండా ఎవరెన్ని విమర్శలు చేసిన అమలు అయ్యేంతవరకు పోరాడుతామన్నారు. కార్మికులకు రావాల్సిన ప్రతి పైసా పై అనునిత్యం చూస్తున్నామని అందులో భాగంగానే సీఎంపిఎఫ్ కు గతంలో తక్కువ కట్టించిన వడ్డీ రేటును తిరిగి కట్టించేలా చేశామని ఇప్పుడు గత ఆరు నెలలుగా సీఎంపీఎఫ్ బ్యాలెన్స్ తెలపనందున గోదావరిఖనిలోని కమిషనర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి వినతిపత్రం ఇచ్చామన్నారు. 12వ వేతన ఒప్పందం ఏర్పాటు గురించి లేబర్ కోర్సును సవరించాలని కోలిండియా యాజమాన్యం లేఖ రాసిన కూడా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణకు చెందిన వారైనా ఇప్పటివరకు దానిపై స్పందించకపోవడం విచారించదగ్గ విషయం అన్నారు పాత వాటికి అనుమతులు వచ్చినప్పుడు గొప్పలు చెప్పుకున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుబంధాల నాయకులు, మరియు కోల్గేట్ ప్రాంతాల్లో తిరిగే ఇతర రాజకీయ పార్టీల నాయకులు ఎందుకు 12వ వేతన కమిటీపై ఎందుకు స్పందించడం లేదని విమర్శించారు. రాజకీయ పార్టీలు గానీ నాయకులు గానీ కార్మికులతో రాజకీయాలు చేయవద్దని అవసరమైతే బొగ్గు పరిశ్రమను కాపాడాలి కానీ పరిశ్రమకు నష్టం చేకూర్చే పనులు చేయకూడదని తెలిపారు. ఏదేమైనా భవిష్యత్తులో సింగరేణిలో జరిగే ఎన్నికలలో ఎక్కువ కార్మిక సంఘాలకు మెజార్టీ వచ్చేలా కార్మికులు ఓట్లు వేయాలని లేబర్ కోర్స్ వలన ఏ ఒక్క యూనియన్ గెలిచే పరిస్థితి లేనందున కార్మికులు ఎలాంటి ప్రలోభాలకు లోన్ కావద్దని తెలిపారు. అనంతరం చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద చేయబోవు ధర్నా వాల్పోస్టర్ను కార్మికుల సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి.రాజేందర్, పిట్ సెక్రటరీ బద్రి.ఆదర్శ్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు లింగాల సత్యనారాయణ, పిట్ ఇంచార్జి సంకె.వెంకటేష్, తోపాటు పిట్ కమిటీ సభ్యులు చీకటి.వంశీ, చైతన్య రెడ్డి, నవీన్, ప్రశాంత్, కలవల.శ్రీనివాస్ మరియు గని కార్మికులు ఉన్నారు

వైద్య వృత్తిలో కరుణ, సేవాభావం ఎంతో ముఖ్యం

-నిరంతరం నేర్చుకుంటూ, రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి... -ఎంబీబీఎస్ మూడో బ్యాచ్ ఓరియంటేషన్ డే,వైట్ కోట్ సెర్మనీలో జిల్లా కలెక్టర్ ప్రియాంక...



నారాయణపేట,(డీకే చాటింపు): వైద్య వృత్తిలో కరుణ, సేవాభావం ఎంతో ముఖ్యమని నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక స్పష్టం చేశారు.నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి ప్రభుత్వ జనరల్ జిల్లా ఆస్పత్రిలో శుక్రవారం ఎంబీబీఎస్ మూడో బ్యాచ్ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ డే,వైట్ కోట్ సెర్మనీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథిగా హాజరై వైద్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య విద్యలో ప్రవేశం పొందడం విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రుల కృషి,పట్టుదల, ఎన్నో రోజుల శ్రమకు ఫలితమని పేర్కొన్నారు. వైద్య విద్యలో సీటు సాధించేందుకు విద్యార్థులు ఎంతో కష్టపడి చదివారని, తల్లిదండ్రులు కూడా అనేక ఒత్తిళ్లను ఎదుర్కొంటూ తమ పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేశారన్నారు.వైద్యులుగా మారే దిశగా ప్రయాణం ప్రారంభించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు వైద్య సేవలను ప్రత్యక్షంగా నేర్చుకునేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని,ఆస్పత్రికి వచ్చే వివిధ రకాల కేసుల ద్వారా విస్తృతమైన అనుభవం పొందవచ్చని తెలిపారు. కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని నైపుణ్యం కలిగిన వైద్యులుగా ఎదగాలని సూచించారు.వైద్య వృత్తిలో కరుణ, మానవత్వం అత్యంత కీలకమని కలెక్టర్ పునరుద్ఘాటించారు.ప్రతి రోగిని గౌరవంతో,ఓర్పుతో, బాధ్యతాయుతంగా చూడాలని,వైద్యం కోసం ఆస్పత్రికి వచ్చే వ్యక్తి అనేక బాధలు,ఇబ్బందులతో సతమతమవుతూ ఉంటారని గుర్తుంచుకోవాలని అన్నారు.రోగులకు చికిత్స అందించడమే కాకుండా, వారికి ధైర్యం కల్పించి, మానవీయంగా వ్యవహరించడం కూడా వైద్యుల బాధ్యత అని పేర్కొన్నారు. సమాజం వైద్యులను ఎంతో నమ్మకంతో చూస్తుందని,ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రతి వైద్యుడు తన వృత్తిని అంకితభావంతో నిర్వహించాలని సూచించారు.వైద్య విద్య అనేది ఎంబీబీఎస్ డిగ్రీతో ముగిసిపోయేది కాదని, జీవితాంతం నేర్చుకుంటూ ఉండాల్సిన నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ తెలిపారు. వైద్యరంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం,ఆధునిక చికిత్సా విధానాలు, పరిశోధనలు నిరంతరం అభివృద్ధి చెందుతున్నందున వైద్యులు తమ జ్ఞానాన్ని ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని సూచించారు. నేర్చుకోవడం, అవసరమైనప్పుడు పాత పద్ధతులను విడనా డటం, కొత్త విషయాలను మళ్లీ నేర్చుకోవడం ద్వారా వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. జిల్లా ప్రజలకు సేవలందించడం... జిల్లాలో పనిచేయడం, ఇక్కడి ప్రజలకు సేవలందించడం ఒక మంచి అవకాశమని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలోని ప్రజలు,ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారు మెరుగైన వైద్య సేవల కోసం ప్రభుత్వ ఆస్పత్రులపై ఆధారపడతారని తెలిపారు. అటువంటి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందిస్తూ,సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా, బాధ్యతాయుతమైన వైద్యులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల అభివృద్ధికి, విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పనకు జిల్లా యంత్రాంగం తరపున సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్, విభాగాధిపతులు విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని కోరారు. చివరిగా,

వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరూ క్రమశిక్షణ, కరుణ,సేవాభావం,నిరంతర అధ్యయనాన్ని అలవర్చుకొని సమాజానికి ఆదర్శవంతమైన వైద్యులుగా ఎదగాలని ఆకాంక్షిస్తూ కలెక్టర్ వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్,డిప్యూటీ సూపరింటెండెంట్ ఆదిత్య గౌడ్,ఆర్ఎంవో బాలాజీ సింగాడే,మెడికల్ కళాశాలకు చెందిన అన్ని విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ

పనులను పరిశీలించిన కలెక్టర్

-పనులను త్వరితగతిన పూర్తి చేయాలి... -వారం నుంచి పది రోజుల్లోగా మిగిలిన పనులన్నీ పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి... -నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక... -వివిధ పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్... -కలెక్టరేట్ భవన సముదాయానికి మిషన్ భగీరథ పథకం ద్వారా నిరంతర తాగునీటి సరఫరా కల్పించాలి... -మిషన్ భగీరథ ఈఈతో ఫోన్లో మాట్లాడిన కలెక్టర్...





నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం స్టేజి దగ్గర నిర్మిస్తున్న నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(ఐడీఓసీ) భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రియాంక శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా భవన సముదాయంలో కొనసాగుతున్న వివిధ పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి,సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.నూతన కలెక్టరేట్లోని మంత్రి ఛాంబర్,కలెక్టర్,అదనపు కలెక్టర్ ఛాంబర్లు,వీడియో కాన్ఫరెన్స్ హాల్,ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లలో కొనసాగుతున్న ఫర్నిచర్ పనులను కలెక్టర్ పరిశీలించారు.పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,ఛాంబర్లలో ఇంటీరియర్ డిజైన్ ఆకర్షణీయంగా ఉండేలా చూడాలని,అవసరమైన మార్పులు చేపట్టాలని ఆర్అండ్బీ అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేస్తున్న ఫర్నిచర్,సౌండ్ సిస్టమ్ నాణ్యత,వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం భవన సముదాయంలోని వివిధ శాఖలకు కేటాయిస్తున్న హాళ్లు, గదులను పరిశీలించారు.పై అంతస్తులో శాఖలకు కేటాయిస్తున్న గదుల వివరాలను అదనపు కలెక్టర్ శ్రీను,ఏవో అనిల్ కుమార్లను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన శాఖలకు కూడా అవసరానికి అనుగుణంగా గదులు కేటాయించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టరేట్ భవన సముదాయానికి నిరంతర తాగునీటి సరఫరా కల్పించే అంశంపై మిషన్ భగీరథ ఈఈతో ఫోన్లో మాట్లాడారు.భవన సముదాయానికి అవసరమైన తాగునీటి సరఫరా ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు,బ్యాంకు ఏటీఎం కేంద్రానికి కేటాయించనున్న గదులను పరిశీలించి,వాటి వినియోగానికి సంబంధించి పలు సూచనలు చేశారు. కలెక్టరేట్ ప్రాంగణంలో హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, సంబంధిత అధికారులతో చర్చించారు.హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాన్ని గుర్తించి, అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.నూతన కలెక్టరేట్ భవన సముదాయంలో మిగిలిన నిర్మాణ పనులన్నింటినీ వారం నుంచి పది రోజుల్లోగా పూర్తి చేసి,ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు.పనుల పూర్తిలో జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ పరిశీలనలో ఆర్అండ్బీ ఈ.ఈ.వెంకట రమణయ్య, డీ.ఈ.ఈ రాములు, నారాయణపేట తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ,ఏఈలు, పాల్గొన్నారు.

5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2026 నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష

క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి -- పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్..,



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 23 (డీకే చాటింపు): నిజామాబాద్ నగరంలో నవంబర్ – 2026 నిర్వహించ నున్న 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 ముగింపు కార్యక్రమం కు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా స్పోర్ట్స్ మీట్లో భాగంగా నిర్వహించనున్న క్రీడా పోటీలకు అవసరమైన ట్రాక్ల ఏర్పాటు, క్రీడా మైదానాల సిద్ధీకరణ , క్రీడాకారులకు వసతి సౌకర్యాలు , వైద్య సేవలు , తాగునీటి సరఫరా , భోజన ఏర్పాట్లు తదితర అంశాలపై పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులతో సమగ్రంగా చర్చించారు. వివిధ ప్రాంతాల నుంచి ఈ క్రీడా పోటీల్లో పాల్గొనే పోలీస్ క్రీడా కారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను ముందస్తు ప్రణాళికతో చేపట్టాలని సూచిం చారు. క్రీడా పోటీల నిర్వహణకు అవసర మైన ట్రాక్లను సిద్ధం చేయడంతో పాటు , క్రీడాకారులకు నాణ్యమైన వసతి , భోజనం , తాగునీటి సౌకర్యాలు కల్పించా లనితెలిపారు.అదే విధంగా క్రీడాకారుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని అవసరమైన వైద్య సిబ్బంది , ప్రథమ చికిత్స సదుపాయా లను అందుబాటులో ఉంచాలని సూచిం చారు. కార్యక్రమ నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తూ,వారికి అప్పగించి న బాధ్యతలను సమర్థవంతంగా నిర్వ ర్తించాలని ఆదేశించారు. 5వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026 ముగింపు కార్యక్రమం విజయ వంతంగా నిర్వహిం చేందుకు అన్ని విభాగాలు సమన్వ యంతో పనిచేయా లని , ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ క్రీడాకా రులకు మెరుగైన సౌకర్యాలు కల్పించా లని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.ఇట్టి క్రీడలు పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (జన్కంపేట్) , అలీ సాగర్ , నాగారం గ్రౌండ్, కాలూరు రోడ్డు , ప్రభుత్వ స్విమ్మింగ్ పూల్ ,ముగుపల్ ఆర్చరీ అకాడమీ మొదలగు ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతుంది.సమావేశంలో నిజామాబాద్ అదనపు డీసీపీ (అడ్మిన్) శ్రీ ఎన్. శుభం ప్రకాష్ ,నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ , సి టి సి , ఏ ఆర్ , ఐ టి , సి సి ఆర్ బి , ట్రాఫిక్ ఏసీపి లు ప్రకాష్ , వెంకటేశ్వర రెడ్డి , శ్రీనివాస్, రాజశేఖర్, కృష్ణ, నరేందర్ ,గురు నాయుడు, మస్తాన్ అలీ , మరియు బి. పవన్ కుమార్ (డివై స్ ఓ), రవీందర్ (ఆర్చరీ కోచ్) , మహిపాల్ రెడ్డి (స్విమ్మింగ్ కోచ్) , రాజా గౌడ్ (అథ్లెటిక్స్ సెక్రటరీ) , విజయ్ కాంత్ రావు (తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ) , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరాజ్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

అక్రమ "సర్"ను రద్దు చేయాలనీఎస్ కే ఎం నిరసన



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 23 (డీకే చాటింపు): అక్రమ సర్ ను రద్దు చేయాలని, జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, తొలగించబడిన ఓటర్లకు యధాతరంగా ఉంచాలని ఎస్ కే ఎం ఇచ్చిన దేశవ్యాప్తంగా పిలుపులో భాగంగా ధర్నా చౌక్ లో శుక్రవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమం ఎస్ కే ఎం జిల్లా కన్వీనర్ వేల్పూర్ భూమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు ఆకుల పాపయ్య,ఎస్కేయం కన్వీనర్లు బి దేవారం, వేల్పూర్ భూమయ్య, పి వెంకటేష్, పి వరదయ్యలు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలోని అక్రమ సర్ కు, విద్యార్థులు, యువతులు, యువత పై ఢిల్లీ పోలీసులు, న్యూఢిల్లీలోని ఆర్ఎస్ఎస్ – బిజెపి కూటమికి చెందిన నేరపూరిత శక్తులుజరిపిన దాడుల కు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రజా పోరాటాల కు మద్దతుగా జిల్లా కేంద్రాలలో నిరసన కార్యక్రమం నిర్వహిం చా మన్నారు.సమా వేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట రాములు, ఎన్ గోవర్ధన్, గోనె లక్ష్మి, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి సారా సురేష్, కిషన్, బన్నీ, ముత్యాల నారాయణ, సాయిలు, జి భూమన్న, ఆర్ దామోదర్, శ్రీనివాస్ రెడ్డి,గోవర్ధన్ ,శివ కుమారులు తదిత రులు పాల్గొన్నారు.

పుష్కరాల పనులు వేగవంతంగా చేపట్టాలి

-ప్రత్యేక అధికారి హనుమంత రావు



నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 23 (డీకే చాటింపు): గోదావరి పుష్కరాల పనులను వేగవంతం చేయాలని ప్రత్యేక అధికారి, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంత రావు సూచించారు. శుక్రవారం ఆయన కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ భుజంగరావు ఇతర అధికారులతో కలిసి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన నిజామాబాద్ జిల్లా కందకుర్తి పుష్కర ఘాట్ సందర్శించారు. దేవాదాయ, నీటిపారు దల, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపడుతు న్న పనులను పరిశీ లించి అధికారులకు కీలక సూచనలు చేశారు. పుష్కరాల నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడవద్దని, పుణ్య స్నానాలు ఆచరించేం దుకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగ కుండా అన్ని సదుపా యాలు అందుబాటు లో ఉండాలన్నారు. ఒక్కో శాఖ వారీగా చేపట్టిన పనుల వివరాలు సమీక్షించి, మార్పులు చేర్పులకు సంబంధించి దిశా నిర్దేశం చేశారు. ఆలయాల అభివృద్ధి, నవీకరణ, నూతన పుష్కర ఘాట్ల నిర్మాణం, ఘాట్ల మరమ్మతులు, రోడ్ల నిర్మాణం, తాగునీటి వసతి, పార్కింగ్, వీ.ఐ.పీ ఘాట్ నిర్మాణం తదితర పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అన్నారు. గత పుష్కరాల సమయంలో ఏవైనా ఇబ్బందులు ఏర్పడ్డా యా అన్నది తెలుసుకు ని, ప్రస్తుతం అలాంటివి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవా లని సూచించారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటన లు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పుష్కర ఘాట్లకు ఇరువైపులా ర్యాంప్ లు నిర్మించాలన్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భద్రతా చర్యల్లో భాగంగా వాచ్ టవర్, చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని సూచించా రు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, జిల్లాలోని కందకుర్తి, యంచ తదితర గోదావరి పరీవాహక పుణ్యక్షేత్రాల వద్ద పుష్కరాలు నిర్వహించే అన్ని ప్రాంతాల్లో పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. ప్రముఖుల తో పాటు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న కందకుర్తి పుణ్యక్షేత్రం వద్ద పుష్కరాల పనులను క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా పర్యవేక్షి స్తున్నట్లు తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. కందకుర్తి వద్ద గోదావరిలో నీటి ప్రవాహం ఉన్నందున కొత్త పుష్కరఘాట్ నిర్మాణానికి మరికొంత సమయం పడుతుం దని అన్నారు. నీటి మట్టం తగ్గిన మీదట పుష్కర ఘాట్ పనులు చేపట్టి రెండు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. మిగితా పనులను వెంటదివెంట చేపట్టి, మైల్ స్టోన్ ప్రకారం పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నామని, మార్చి నెలాఖరు నాటికి అన్ని పనులు పూర్తయ్యేలా స్పష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తున్నామని అన్నారు.స్పెషల్ ఆఫీసర్ వెంట బోధన్ ఆర్డీఓ విజయకుమారి, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, ఎండోమెంట్ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

సౌత్ ఆస్ట్రేలియాలో రావణ దహనం



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 23 (డీకే చాటింపు):సౌత్ ఆస్ట్రేలియా అడిలైడ్ లోని శ్రీ స్వామి నారాయణ దేవాలయం భుజె ప్రాంగణంలో దసరా ఉత్సవంలో భాగంగా రావణ దహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో అలయ కమిటీ, తెలంగాణ ఆస్ట్రేలియా కమిటీ, భారతీయులు ఎన్నారైలు పాల్గొన్నారు. దేశం ఏదైనా మన సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు తెలిపారు.

డీకే చాటింపు
తెలంగాణ దిన పత్రిక
శనివారం,అక్టోబర్,24, 2026

డీలిమిటేషన్‌తో దేశ ఐక్యతకు భంగం!

కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీజేపీ అనుస రిస్తున్న పలు విధానాల వలన దేశ ఉత్తర దక్షిణ రాష్ట్రాల మధ్య దూరం రోజురోజుకూ పెరిగిపోతున్నది. ప్రధానంగా వస్తువులపై పన్ను సేకరణ మొత్తాలను ఒకే గొడుగుకిందికి తీసుకొచ్చిన జీఎస్‌టీ విధానం 101 రాజ్యాంగ సవరణ ద్వారా 2016 సంవత్సరం నుండి అమలులోకి వచ్చినది. ఇప్పటికే ఈ పన్ను సేకరణ మొత్తాలను వివిధ రాష్ట్రాలకు చేస్తున్న పంపిణీలో వ్యత్యాసాలు ఉన్నాయి.. దీంతో దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రమైన అసంతృప్తికి గురి అవుతున్నాయి. మరోవైపు నియోజకవర్గాల డీలిమిటేషన్ పునర్విభజనను 2011 జనాభా ప్రాతిపదికగా చేయడంతో పుండు మీద కారం చల్లినట్టు దేశ ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య అగాథం ఏర్పడ డానికి కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించినట్టు అయింది. రాజ్యాంగంలోని 82 (170) ఆర్టికల్ చట్టం ద్వారా దేశంలో నియోజకవర్గాల డీలిమిటేషన్ ప్రక్రియ మొదటిసారి 1951 జనాభా గణాంకాల ఆధారంగా చేపట్టారు.. 1952లో 489 లోకసభ స్థానాలను ప్రకటించారు. రెండోసారి 1963లో 489 నుండి 522కు పెంచుతూ విభజన జరిగింది. ఇక మూడవ పర్యాయం 1973లో 522 నుండి 545 పార్లమెంటు సభ్యుల స్థానాలుగా పెరిగాయి. అధిక జనాభా కలిగిన రాష్ట్రాలు అధిక ప్రయోజనం పొందనున్నాయని, అలా పొందకుండా నిరోధించడానికి చట్ట సవరణ ద్వారా డీలిమి టేషన్ ప్రక్రియను నిలిపివేశారు.. తిరిగి 1986 ఆర్టికల్ 84 సవరణ ద్వారా నియోజకవర్గాల డీలిమిటేషన్ పునర్విభజన ప్రక్రియను 2026 వరకు వాయిదా వేశారు. కాబట్టి ఈ సంవత్సరం జనాభాను అనుసరించి నియోజకవర్గాల డీలి మిటేషన్ జరగబోతున్నది. ఈ నేపథ్యంలో దేశ ఉత్తర దక్షిణ రాష్ట్రాల మధ్య జనాభా ఉత్పత్తి వృద్ధి రేటులో గణనీయంగా హెచ్చు తగ్గులు చోటు చేసుకున్నాయి. ఈ కారణంగా ఏ క్షణంలోనైనా అసంతృప్తి భగ్గున మండడానికి సిద్ధంగా వుంది. 2026లో వివిధ రాష్ట్రాల జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే అగ్నికి ఆజ్యం పోసినట్టు అవుతుంది. ఈ వెలుగులో ప్రధాన కార్యకారణాలను పరిశీలించాల్సి ఉంది. అందులో ప్రధానమైనది రాష్ట్రాల మధ్య ఽఈఖీ (ఏనీబిజీశ్రీ టవతీబితిశ్రీతిబిఎ ఖీజీబివ) సంతాన ఉత్పత్తి వృద్ధి నిష్పత్తి క్రమాన్ని అవగతం చేసుకోవాలి. అక్షరాస్యత ఉన్నత చదువులు, కుటుంబ సంక్షేమం అభివృద్ధి తద్వారా సమాజ వృద్ధి పెంపొందడం వలన దక్ష ణాదిలో జనాభా తగ్గిపోయినది. ప్రజలు వస్తు సేవలను వినియోగించుకోవడం ద్వారా అధిక వస్తు సేవల పన్నులు చెల్లిస్తున్నారు. ఇదే కాలంలో అటు ఉత్తర భారత రాష్ట్రాలలో నిర క్షరాస్యత, వెనుకబాటు మూలంగా అధిక జనాభా ఉంది. జనాభా నిష్పత్తి ఆధారంగా జీఎస్టీ సంపద పంపిణీలో అధిక నిధులను దేశ ఉత్తర రాష్ట్రాలు పొందుతున్నవి. జనాభా తక్కువ ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ నిధుల పంపిణీ జరుగుతుంది. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం నిధుల పంపిణీలోనూ, నియోజకవర్గాల పునర్విభజనలోనూ వివక్ష కొనసాగడం తద్వారా రానున్న కాలంలో దక్షిణాది రాష్ట్రాలకు శాపంగా పరిణమించనున్నది. దక్షిణాదికి చెందిన ఆయా రాష్ట్రాలలోని అధికార, విపక్ష పార్టీలన్నీ తాత్కాలిక ప్రయోజనాలను పక్కనపెట్టి ఏకం కావలసిన తరుణం ఆసన్నమైనది. ఉత్తర భారతంలో విస్తరించిన బీజేపీ, దక్షిణాదిలో ఎలాగైనే సరే.. జండా ఎగరవేయాలని తహతహలాడుతున్నది. అందులో భాగంగానే ఎన్నికల సంఘం ద్వారా రాష్ట్రాలలో "సర్" అమలు పరుస్తున్నది. దీని ద్వారా ఎన్నికల సంఘం దేశంలో ముందు ఎప్పుడూ లేనంత తీవ్ర విమర్శలను వివిధ రాజకీయ పార్టీల నుంచి ఎదుర్కొంటున్నది. ప్రస్తుత రాజకీయ వాతావరణంలో దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాల పిల్లి మెడలో గంట ఎవరు కడతారో..? ఎదిరి చూడవలసి ఉన్నది. ఇప్పటికే ఆయా రాష్ట్రాల లోకసభ స్థానాలు మొత్తం 850 వరకు పెరగనున్నాయని తెలుస్తున్నది. అంటే రాష్ట్రాలలో గణనీయంగా లోకసభ స్థానాలు పెరగనున్నాయి. ప్రధానంగా వస్తువులపై పన్ను సేకరణ మొత్తాలను ఒకే గొడుగుకిందికి తీసుకొచ్చిన జీఎస్‌టీ విధానం 101 రాజ్యాంగ సవరణ ద్వారా 2016 సంవత్సరం నుండి అమలులోకి వచ్చినది. ఇప్పటికే ఈ పన్ను సేకరణ మొత్తాలను వివిధ రాష్ట్రాలకు చేస్తున్న పంపిణీలో వ్యత్యాసాలు ఉన్నాయి.. దీంతో దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రమైన అసంతృప్తికి గురి అవుతున్నాయి. మరోవైపు నియోజకవర్గాల డీలిమిటేషన్ పునర్విభజనను 2011 జనాభా ప్రాతిపదికగా చేయడంతో పుండు మీద కారం చల్లినట్టు దేశ ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య అగాథం ఏర్పడ డానికి కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించినట్టు అయింది.



25న విశ్వకర్మ పొలిటికల్ సమ్మిట్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ





హైదరాబాద్, అక్టోబర్ 23 (డీకే చాటింపు) విశ్వకర్మ కమ్యూనిటీ జేఏసీ ఆధ్వర్యంలో మరో కీలక రౌండ్ టేబుల్ సమావేశానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 25న మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు విశ్వకర్మ పొలిటికల్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్టు జేసేసీ కన్వీనర్,పారిశ్రామికవేత్త, సీనియర్ జర్నలిస్ట్ దేవరకొండ కాళిదాస్, కో-కన్వీనర్ అద్దూరి రవీంద్రాచారిలు తెలిపారు. తెలంగాణలో విశ్వకర్మల జనాభా 10 నుండి 12 లక్షల మధ్య ఉందని, కేవలం 2 శాతం ఓట్ల తేడాతో ప్రభుత్వాలు ఏర్పడుతున్న తరుణంలో... 4 నుంచి 5 శాతం ఓటు బ్యాంకుతో ఎన్నికలను నిర్దేశించే స్థాయిలో విశ్వకర్మలు ఉన్నారని జేఏసీ నాయకులు తెలిపారు. అయిదు వృత్తులతోపాటుగా, అన్ని రంగాలలోనూ విశ్వకర్మలు తమ సత్తా చాటుతున్నారని గుర్తుచేశారు. సోమాజిగూడలోని ప్రెస్ క్లబ్ హైదరాబాద్‌లో జరిగే పొలిటికల్ సమ్మిట్‌కు అన్ని పార్టీలలోని ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎన్నికలలో పోటీ చేసిన, ఎన్నికలకు సన్నద్ధమవుతున్న ఆశావహ విశ్వకర్మలు భారీగా తరలివస్తున్నారని వెల్లడించారు. ఈ సదస్సుకు విశ్వకర్మ సమాజంలోని రాజకీయ జిజ్ఞాస కలిగిన వారంతా హాజరుకావచ్చని వివరించారు. విశ్వకర్మలను రాజకీయాలకు సన్నద్ధం చేయడం, కొత్త తరాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ సమ్మిట్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఈ సందర్భంగా మెట్రో కార్యాలయంలో సమ్మిట్ వాల్ పోస్టర్‌ను జేఏసీ ప్రతినిధులు ఆవిష్కరించారు. రిటైర్డ్ ఇంజనీర్ మల్లయ్య, సీనియర్ జర్నలిస్టులు బైరోజు వీరశేఖరాచారి, బి.రాజమౌళిచారి పాల్గొన్నారు.

24 మరియు 26 న టీ.జీ.పీ.ఎస్.సీ పరీక్షలు

ఏర్పాట్లను పరిశీలించి న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిర్ణీత సమయానికి ముందే కేంద్రానికి చేరుకోవాలని అభ్యర్థులకు హితవు



నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 23 (డీకే చాటింపు): తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24, 26వ తేదీలలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీ.బీ.టీ) విధానంలో పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీ లించారు. కాలుష్య నియంత్రణ మండలిలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ సైంటిస్టు (అనలిస్ట్), అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ పోస్టుల భర్తీ కోసం టీజీపీఎస్సీ ద్వారా ఈ నెల 24, 26 తేదీలలో జిల్లాలోని అర్సపల్లిలో గల ఏ.వీ ఎంటర్ ప్రైజెస్ సెంటర్ లో పరీక్షలు నిర్వహించనుండగా, పరీక్షా కేంద్రంలో సరిపడా కంప్యూటర్లు, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ధృవీకరణ పరికరాలు, ఇంటర్నెట్ కనెక్షన్ ఇత్యాది సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేవా అని కలెక్టర్ గమనించారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా చూడాలని, పరీక్షా కేంద్రంలో తాగునీరు, వైద్య సదుపాయాలు సమకూర్చాలని అధికా రులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పిదాలు, లోటుపాట్లకు తావు లేకుండా అన్ని జాగ్రత్త లు తీసుకోవాలని, ఎగ్జామ్ సెంటర్ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి అభ్యర్థ లను లోనికి పంపాలని, ఎలక్ట్రానిక్ ఉపకర ణాలను అనుమతించ కూడదనిసూచించారు. అభ్యర్థులకు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సెకండ్ సెషన్ పరీక్షలు జరుగు తాయని అన్నారు. మొదటి సెషన్ పరీక్షకు సంబంధించి ఉదయం 8.00 గంటల నుండే పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమ తించడం జరుగుతుం దని, 9.30 గంటలకు గేట్లు మూసివేస్తారని, నిమిషం ఆలస్యం అయినా అనుమతించ బడరని తెలిపారు. సెకండ్ సెషన్ పరీక్షకు సంబంధించి మధ్యా హ్నం 12.30 గంటల నుండి లోనికి అనుమ తించడం జరుగుతుం దని, 2.00 గంటలకు గేట్లు మూసివేస్తారని కలెక్టర్ వెల్లడించారు. నిర్ణీత సమయం దాటిన మీదట ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ లోనికి పంపడం జరుగదని అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ సబ్ కలెక్టర్ సందీప్, ఇంచార్జి డీ.ఈ.ఓ సాయాగౌడ్, డీ.ఐ.ఈ.ఓ రవికుమార్, డీ.ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజశ్రీ, పరీక్షా కేంద్రం నిర్వాహకుడు అయూబ్, తహసిల్దార్ హరికిషోర్ తదితరులు ఉన్నారు

మీ ఇంటి వద్దకే మీ సేవలు, ధ్రువీకరణ పత్రాలు

ప్రారంభించిన నెల రోజుల్లోనే మంచి స్పందన

డీకే చాటింపు ప్రతినిధి, (హైదరాబాద్): తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దార్శనిక నాయకత్వంలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన, అందుబాటులో ఉండే సేవలను అందించేందుకు మీ సేవా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తోంది.ప్రజలు ఇకపై ఆదాయ, కుల, నివాస, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ నమోదు, ఆధార్ వివరాల అప్ డేట్ వంటి పలు సేవలను తమ ఇంటి వద్దనే పొందవచ్చు.ఇందుకోసం మీ సేవా కేంద్రాలు లేదా ఆధార్ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, క్యూలలో వేచి ఉండకుండా మీ సేవా డోర్‌స్టెప్ డెలివరీ సేవ ద్వారా సేవలను పొందే అవకాశం కల్పించారు.ప్రజలు టోల్‌ఫ్రీ నంబర్ 1100కు కాల్ చేయడం, మీసేవా పౌరుల పోర్టల్ ద్వారా అభ్యర్థన నమోదు చేయడం ద్వారా ఈ సేవలను పొందవచ్చు. ఆ తర్వాత మీ సేవా ప్రతినిధి నిర్ణీత సమయంలో ఇంటికి వచ్చి అవసరమైన సేవను అందిస్తారు.ప్రారంభం నుంచే లభించిన మంచి స్పందనఈ సేవ ప్రారంభమైన మొదటి నెలలోనే 1100 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్‌కు ప్రజల నుంచి 3,885 కాల్స్ వచ్చాయి. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడం, పారదర్శకమైన పాలనను అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దార్శనికతలో ఈ కార్యక్రమం ఒక భాగం.ప్రస్తుతం ఈ డోర్‌స్టెప్ సేవలు క్యూర్ పరిధిలోని ప్రాంతాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. బుక్ చేసుకున్న సర్వీస్ ప్రకారం వర్తించే సేవా రుసుములు చెల్లించాల్సి ఉంటుంది.

డోర్ స్టెప్ సేవలను ఎలా పొందాలి..?

టోల్‌ఫ్రీ నంబర్1100కుకాల్ చేయండి లేదా మీ సేవా పౌరుల పోర్టల్ ద్వారా అభ్యర్థన నమోదు చేయండి.అవసరమైన ధ్రువీకరణ పత్రం లేదా ఆధార్ సేవను ఎంచుకుని, కాల్ సెంటర్ ప్రతినిధికి అవస రమైన వివరాలను అందించండి.నిర్ణయించిన సమయంలో మీ సేవా డోర్‌స్టెప్ ప్రతినిధి మీ ఇంటికి వచ్చిఅవసరమైన సేవను అందిస్తారు.

నిజామాబాద్‌లో ఎన్ హెచ్ ఎం

ఉద్యోగుల భారీ నిరసన ర్యాలీ





నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 23 (డీకే చాటింపు): నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు చేస్తున్న ధర్నా 11వ రోజు నగరంలో భారీ ర్యాలీ చేపట్టారు.ఎన్టీఆర్ చౌరస్తా నుంచి గాంధీ చౌక్ వరకు నిరసన ప్రదర్శన ర్యాలీ నిర్వహించి మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. మా సేవలకు గుర్తింపు ఇవ్వాలి

-- మా బతుకు లకుభరోసాకల్పించాలి అని ర్యాలీలో నినాదాలు చేస్తూ తమ న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలని కోరుతూ చీనవీ జూజ నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు ఎన్టీఆర్ చౌరస్తా నుంచి గాంధీ చౌక్ వరకు భారీ నిర సనర్యాలీ చేపట్టారు. ఏళ్ల తరబడి ప్రజారోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ తమ ఉద్యోగ జీవితాలకు భద్రత లేకుండా పోయిందని ఉద్యోగు లు ఆవేదన వ్యక్తం చేశారు.తల్లి గర్భం నుంచి పసిబిడ్డ ఆరోగ్యం వరకు, మారుమూల గ్రామాల నుంచి పట్టణాల వరకు ప్రజలకు వైద్య సేవలం దిస్తున్న తమ జీవితాల కు ప్రభుత్వం భరోసా కల్పించాలన్నారు. NHM JAC నాయకులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడు తున్న ఉద్యోగుల కుటుంబాల భవిష్యత్తును కాపాడా ల్సినబాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల పై ప్రభుత్వం తక్షణమే స్పందించి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రజల ప్రాణాలను కాపాడేందుకు మేము న్నాం. మా బతుకుల ను కాపాడేందుకు ప్రభుత్వం ముందుకు రావాలి అంటూ ఉద్యో గులునినాదా లుచేశారు ప్రభుత్వం స్పందించే వరకు ఐక్యంగా, శాంతి యుతంగా తమ పోరాటాన్ని కొనసాగి స్తామని నాయకులు స్పష్టం చేశారు.

100వ జన్మదినోత్సవం సందర్భంగా అమ్మమ్మ గందె కళావతి కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 23 (డీకే చాటింపు): 100వ జన్మదినోత్సవం సందర్భంగా నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే శ్రీ గణేష్ బిగాల అమ్మమ్మ గందే కళావతి గారిని కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఒక శతాబ్దపు జీవన ప్రయాణం అనేది ఎంతోగొప్పవిషయంఅని, వందేళ్ల జీవితంలో ఎన్నో అనుభవాలు, మధుర జ్ఞాపకాలు, కుటుంబ విలువలు, ప్రేమానురాగాలు ఇమిడి ఉంటాయని పేర్కొన్నారు. అమ్మమ్మ తన జీవిత ప్రయాణం లో కుటుంబ సభ్యుల కు అందించిన ప్రేమ, ఆప్యాయతలు, విలువలు, ఆశీర్వా దాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.భగవంతుని ఆశీస్సులతో అమ్మమ్మ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని, ఆమె ఆశీర్వాదాలు కుటుంబ సభ్యులంద రికీ ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తి గా ఆకాంక్షించారు. అమ్మమ్మ ఆశీర్వాదం కుటుంబానికి కొండంత అండ అని, ఆమె జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని గణేష్ బిగాల పేర్కొన్నారు.

అమరుడైన పోలీస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగ నియామక ఉత్తర్వుల అందజేత



నిజామాబాద్ ప్రతినిధి అక్టోబర్ 23 (డీకే చాటింపు): 2025 సంవత్సరంలో విధి నిర్వహణలో అమరుడైన పోలీస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ (పిసి 1923) కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగం కల్పిస్తూ జారీ చేసిన నియామక ఉత్తర్వుల కాపీని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, కుటుంబ సభ్యులకు అంద జేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలను ఆదుకునే చర్యల్లో భాగంగా , అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భం గా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రమోద్ కుమార్ కుటుంబ సభ్యులకు (ప్రణిత) కు ప్రభుత్వ ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగింది.అందులో భాగంగా నేడు పోలీస్ కమిషనర్ కార్యాల యంలో నియామక ఉత్తర్వుల కాపీని కుటుంబ సభ్యులకు అందించారు. అమరు డైన ప్రమోద్ కుమార్ చేసినసేవల నుస్మరించు కుంటూవిధి నిర్వహణ లో ప్రాణాల ర్పించిన అమరవీరుల త్యాగాల ను ఎప్పటికీ మరువ దనిపేర్కొన్నారుఅమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని , వారి సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు.

కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్



క్యాతనపల్లి(డీకే చాటింపు): మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ రాజీవ్ చౌక్ వద్ద కల్వర్టు నిర్మాణ పనులు చేపడుతున్నందున నేటి నుంచి 3 రోజుల పాటు వాహనాల రాకపోకల్లో మార్పులు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పనుల నేపథ్యంలో రామకృష్ణాపూర్ నుంచి గోదావరిఖని వైపు వెళ్లే వాహనాలను ప్రత్యామ్నాయ మార్గంలోకి మళ్లించినట్లు పేర్కొన్నారు. వాహనదారులు సింగరేణి ఏరియా ఆసుపత్రి మార్గం గుండా కాకుండా, ఆర్కే- 4 గడ్డ రోడ్డు మీదుగా గోదావరిఖని వెళ్లాలని సూచించారు. ఈ తాత్కాలిక మార్పును గమనించి ప్రజలు, వాహనదారులు పురపాలక సంఘానికి సహకరించాలని కోరారు.

జాతీయ కన్వీనర్ వీ డీ శర్మ మాజీ ఎంపీ బీజేపీ జాతీయ సేల్స్ జాయింట్ కన్వీనర్ విష్ణు వర్ధన్ రెడ్డి లకుఘన స్వాగతం పలికిన కొలను శంకర్ రెడ్డి

రంగారెడ్డి, (డీకే చాటింపు) శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో బీజేపీ వివిధ విభా గాల సేల్స్ జాతీయ కన్వీనర్ వీ డీ శర్మ మాజీ ఎంపీ బీజేపీ జాతీయ సేల్స్ జాయింట్ కన్వీనర్ విష్ణు వర్ధన్ రెడ్డి లకు భారీ పూల మాలతో తో శాలువాతో భారీగా స్వాగతం పలికిన బిజెపి రాష్ట్ర కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి , వారి బృందం, ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు సి ఏచ్ కృష్ణ రెడ్డి, , బి ప్రతాప్, గంగాపురం వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, ప్రశాంత్ , విష్ణు వర్ధన్ రెడ్డి, సత్యనారాయణ సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు



శత వసంతాల సంబరం..

నూరేళ్ల జీవన ప్రయాణం..!

-శతాధిక వృద్ధురాలుకి ఘన సత్కారం... -స్ఫూర్తిదాయకం మ్యాకలి మాణిక్యమ్మ కుటుంబ సభ్యులు... -తమ కుటుంబం మొత్తం ఒకే చోటకు చేరడంతో ఆమె ఆనందం అంతా ఇంతా కాదు...! -కుటుంబ సభ్యులతో పాటు పలువురు తరలివచ్చి ఆశీర్వదించిన వేళ... -ముప్పై ఎళ్ళకే ముసలోల్లు అవుతున్న ఈరోజుల్లో మాణిక్యమ్మను చూస్తే ఔరా అనిపిస్తుంది... -నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం అమీన్ పూర్ గ్రామంలో...





నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట జిల్లా ఊట్కూర్ మం డలం అమీన్ పూర్ గ్రామంలో శుక్రవారం శతాధిక వృద్ధురాలు మ్యాకలి మాణిక్యమ్మను కుటుంబ సభ్యులు శుక్రవారం ఘనంగా సత్కరించారు.తమ కుటుంబ సభ్యుల నుంచి లభించిన ఆత్మీయ సత్కారా నికి మాణిక్యమ్మ ఎంతో సంతోషించారు.అంతేగాక ఈ సన్మాన కార్యక్రమం ద్వారా తమ కుటుంబ సభ్యులందరూ ఒకే వేదిక పైకి చేరుకోవడంతో ఆమె ఆనందానికి అవధులు లేవని చెప్పవచ్చు.ఈమె కుటుంబంలోని కొందరు తీసుకున్న నిర్ణయానికి మిగతా అందరూ ఎంతో సంతోషంతో ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని కన్నుల పండువగా జరిపించి తల్లి ప్రేమను చాటుకున్నారు.

ఈ సందర్భంగా మంచి విందు భోజనాలను ఏర్పాటు చేసి అందరి నుంచి ప్రశంశలు అందుకున్నారు. శతాధిక వృద్ధురాలు మ్యాకలి మాణిక్యమ్మను కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజలు తదితరులు విచ్చేసి ఆశీర్వదిం చారు.ఈ కార్యక్రమం అందర్నీ విశేషంగా ఆకట్టుకుంది. మాణికమ్మ కుటుంబం నేపథ్యం...

మ్యాకలి మాణిక్యమ్మకు ఆరుగురు కొడుకులు, ఆరుగురు కోడల్లు,ఒక కూతురు,అల్లుడు,వీరితో పాటు కుటుంబం మొత్తం 45 మంది మనుమలు, మనుమరాలు ఉన్నారు.

గత పది ఏళ్ల క్రితం భర్త హన్మంతు చనిపోగా ప్రస్తుతం ఆమె కుమారుల వద్ద ఉంటుంది. కుమారులందరు గ్రామంలో వ్యవసాయం చేసుకుంటు జీవనాన్ని సాగిస్తున్నారు. శతాధిక వృద్ధురాలు మణిక్యమ్మను సత్కారం చేయాలని తపనతో అందరు ఒకచోట చేరి ఈ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు ఆ కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగానాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటు విందు వినోదలతో మధుర క్షణాలతో సంతోషంగా గడిపారు. దాంతో కుటుంబ సభ్యుల అసందానికి అవధులు లేకుండా పోయాయి. ఈసన్మాన కార్యక్రమంలో బంధువులు ,గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్ఫూర్తిదాయకం –:శతాధిక వృద్ధురాలు మణిక్యమ్మను వారి కుటుంబ సభ్యులు ఒకే వేదిక పైకి చేరి ఘనంగా సత్కరించి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని చెప్పవచ్చు.

ప్రత్యామ్నాయ పంటల సాగుపై సదస్సులు

అదనపు కలెక్టర్లు రాజా గౌడ్, భుజంగరావు



నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 23 (డీకే చాటింపు): ఎల్‌నినో కారణంగా ఏర్పడిన ప్రస్తుత ప్రతికూల పరిస్థితుల్లో వరికి బదులుగా రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయడం ఎంతో శ్రేయస్కరం అని అదనపు కలెక్టర్లు రాజాగౌడ్, భుజంగరావులు సూచించారు. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులకు వాస్తవ పరిస్థితుల గురించి తెలియ జేసేందుకు వీలుగా శుక్రవారం బోధన్ నియోజకవర్గానికి సంబంధించి బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ హాల్ లో, బాన్సువాడ నియోజ కవర్గానికి సంబంధించి వర్ని లోని సీ.డీ.సీ భవనంలో అవగాహన సదస్సులు నిర్వ హించారు.సదస్సులలో అదనపు కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వర్షపాతం లోటు, భూగర్భ జలాల తగ్గుదల వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. నీటి లభ్యతను బట్టి పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలనితక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రతి నీటి బొట్టును సమర్థవంతంగా వినియోగించుకుంటూ, నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, అందు బాటులో ఉన్న నీటి వనరులకు అనుగు ణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించి, వాతావరణ పరిస్థితు లకు అనుగుణంగా వ్యవసాయంలో తగిన మార్పులు చేసుకోవడం ద్వారా పంట నష్టాలను తగ్గించుకోవడంతో పాటు రైతులు మెరుగైన ఆదాయం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. సదస్సులలో బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, డీఎస్ఓ శ్రీకాంత్, జిల్లా సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, పశు సంవర్ధక, ఉద్యానవన, విద్యుత్, భూగర్భ జలాలు, నీటి పారుదల, గ్రామీణ నీటి సరఫరా, మిషన్ భగీ రథతదితరశాఖల అధి కారులు పాల్గొన్నారు.

రూ.1.95 కోట్ల ధాన్యానికి

రూ.8 లక్షల ధాన్యం మాత్రమే చెల్లింపు

-రైస్ మిల్లులో జిల్లా పౌర సరఫరాల అధికారి ఆకస్మిక తనిఖీలో వెలుగులోకి... -సీఎంఆర్ ధాన్యానికి సంబంధించి రూ.1.95 కోట్లకు పైగా బకాయిలు... -ధాన్యం నిల్వలు లేకపోవడంతో మిల్లర్‌కు షోకాజ్ నోటీసు జారీ... -నారాయణపేటలో ఓ రైస్ మిల్లు మాయాజాలం...



నారాయణపేట,(డీకే చాటింపు): నారాయణపేట జిల్లా కేంద్రంలోని మహేశ్వరి ఇండస్ట్రీస్(రైస్ మిల్)లో జిల్లా పౌర సరఫరాల అధికారి బాలరాజు,స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలతో కలిసి శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మిల్లుకు కేటాయించిన కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్)కు సంబంధించిన ధాన్యం నిల్వలు,ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలు, ధాన్యం సరఫరాకు సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు.ఈ తనిఖీల్లో భాగంగా మిల్లుకు కేటాయించిన మొత్తం సీఎంఆర్ వరి ధాన్యానికి సంబంధించి మిల్లర్ పౌర సరఫరాల సంస్థకు ఇప్పటివరకు రూ. 8 లక్షలు మాత్రమే చెల్లించినట్లు గుర్తించారు.ఇంకా రూ. 1,95,35,819(కోటి తొంభై ఐదు లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల పంతొమ్మిది రూపాయలు) చెల్లించాల్సి ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలకు సంబంధించి నిల్వ ఉండాల్సిన ధాన్యం మిల్లులో అందుబాటులో లేకపోవడాన్ని అధికారులు గుర్తించారు.ప్రభుత్వానికి సంబంధించిన ధాన్యం నిల్వలు,సీఎంఆర్ బకాయిల విషయంలో తగిన వివరాలు అందుబాటులో లేకపోవడంపై అధికారులు ఆరా తీశారు.ఈ పరిస్థితికి సంబంధించి మిల్లర్ నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి బాలరాజు వెల్లడించారు. ప్రభుత్వం కేటాయించిన వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం వినియోగించి, సీఎంఆర్‌కు సంబంధించిన బాధ్యతలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలు,ధాన్యం నిల్వలకు సంబంధించిన లెక్కలు సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత మిల్లర్లపై ఉంటుందని తెలిపారు. షోకాజ్ నోటీసుకు మిల్లర్ సమర్పించే వివరణను పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ ధాన్యం నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని నిర్ధారించేందుకు పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

వర్ధన్నపేట ఏసీపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం...!



జనగామ/పాలకుర్తి అక్టోబర్ 23 డీకే చాటింపు జిల్లా ప్రతినిధి జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రం లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శుక్రవారం నిర్వహించిన ఈ రక్తదాన శిబిరానికి డిసిపి రాజమహేంద్ర నాయక్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి, దేవరుప్పుల ఎస్సైలు సృజన్ కుమార్, చింత రాజు,మండల రెవెన్యూ అధికారి హరిప్రసాద్, పాలకుర్తి సర్పంచ్ కమ్మగాని విజయ, స్థానిక పోలీసులు, యువకులు, పాల్గొన్నారు..

డిప్యూటీ సీఎంని కలిసిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే



మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా(డీకే చాటింపు): మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శుక్రవారం డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టివిక్రమార్కను ప్రజాభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. తన నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేశారు. అందులోని అంశాలు.. ఆశా కిరణ్ చిల్డ్రన్స్ హోమ్స్‌కు ఆర్థిక సహాయం, టీ–ప్రైడ్ ద్వారా అర్హులకు సబ్సిడీల మంజూరు, విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులు, కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, యాదమ్మనగర్‌లో బల్క్ మీటర్ల సమస్య పరిష్కారం, సింగిల్ ఫేజ్ నుంచి త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా, ఇతర విద్యుత్ సమస్యల పరిష్కారం.డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఉద్యోగాలు కోల్పోయిన ఆర్టీసీ కార్మికులను ఆదుకుంటాం

సీఎం ప్రజావాణి స్టేట్ ఇంచార్జ్ గద్వాల్ విజయలక్ష్మి - సీఎం ప్రజావాణిలో 103 దరఖాస్తులు



డీకే చాటింపు ప్రతినిధి, (హైదరాబాద్): వివిధ కారణాలతో ఉద్యోగాలు కోల్పోయిన ఆర్టీసీ కార్మికులకు తిరిగి విధుల్లోకి తీసుకునే విషయంలో ఆర్టీసీ ఎండీ, సీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కారం చూపించేం దుకు చర్యలు తీసుకుంటామని, ఆర్టీసీ కార్మికులకు ఆదుకుంటాం అని సీఎం ప్రజావాణి స్టేట్ ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ గద్వాల్ విజయలక్ష్మి హామీనిచ్చారు. వివిధ కారణాలతో ఉ ద్యోగాలు కోల్పోయిన ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున శుక్రవారం జరిగిన సీఎం ప్రజావాణికి వచ్చి గద్వాల్ విజయలక్ష్మి దృష్టికి సమస్యలు వివరించారు. కొంత కాలం క్రితం 317 మంది ఆర్టీసీ కార్మికులకు తిరిగి ఉద్యోగాలు ఇప్పించామని, మిగతా 180 మందికి కూడా ఆదుకునేందుకు ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని విజయలక్ష్మి పేర్కొన్నారు.మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజా భవన్ లో శుక్రవారం నిర్వహించిన 263వ సీఎం ప్రజావాణి కార్యక్రమంలో 103 దరఖాస్తులు అందాయి.సీఎం ప్రజావాణి స్టేట్ ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్ పర్సన్ గద్వాల్ విజయలక్ష్మి దరఖాస్తులు స్వీకరించి ఎండార్స్ మెంట్స్ చేసి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.రెవెన్యూ శాఖకు 27, బీసీ సంక్షేమ శాఖకు 18, మున్సిపల్ శాఖకు 14, ఇతర శాఖలకు 44 దరఖాస్తులు అందాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్టేట్ నోడల్ అధికారి కే. విద్యాసాగర్, డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏ.సీ.పీ. ఉమేందర్, ఎన్.ఆర్.ఐ. సలహా మండలి వైస్ చైర్మన్ మంద భీం రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జోయాలుక్కాస్ వనస్థలిపురం షోరూమ్ 2026

అక్టోబర్ 23 నుండి 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'తో మెరిసిపోనుంది.



హైదరాబాద్ – (వనస్థలిపురం) అక్టోబర్ 23 జోయాలుక్కాస్, ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్ వనస్థలిపురంలోని ఉన్న తమ షోరూమ్‌లో 2026 అక్టోబర్ 23 నుండి 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో'తో హైదరాబాద్ ను మెరిపించడానికి సిద్ధమైంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన, వజ్రాభరణాలలో నైపుణ్యం, సొబగులు, సరికొత్త ఆవిష్కరణల అపురూప వేదుకను అందిస్తుంది. పెళ్లిళ్ళకు వాడే అద్భుతమైన నగల సెట్‌ల నుండి నిత్యం ధరించే ఆధునిక ఆభరణాల వరకు, ఈ షోలో కాలాతీతమైన సంప్రదాయం, ఆధునికత కలగలిసిన ఆభరణాలు లభ్యమవుతాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ఈ షో జరిగే పరిమిత కాలం వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, ప్రదర్శన సమయంలో 1 లక్ష రూపాయలు మరియు అంతకంటే ఎక్కువ విలువైన వజ్రాభరణాలు కొనుగోలు చేసిన ప్రతి వినియోగదారుడికి ఒక ఉచిత బంగారు నాణెం లభిస్తుంది. ఇది షాపింగ్ అనుభవానికి మరింత మెరుపును జోడిస్తుంది.

నందిపేట్ గ్రంధాలయ స్థలాన్ని మార్చండి

ఆర్మూర్ విలేకరి అక్టోబర్ 23: ఆర్మూర్ నియోజకవర్గం సిద్ధిపేట మండల కేంద్రంలోని ఏర్పాటు చేస్తున్న గ్రంధాలయ స్థలాన్ని వెంటనే మార్చాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. గ్రంధాలయం ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన స్థలం చుట్టూ మేకల సంతలు చేపల మార్కెట్ తదితరులు ఉన్నాయని ఆ ప్రాంతంలో గ్రంధాలయం ఏర్పాటు చేయడం ద్వారా పాటకులకు ఇబ్బంది ఉంటుందని కావున వెంటనే స్థలాన్ని మార్చాలని ఎమ్మార్వోకు వినతిపత్రం అందించారు.



బీసీ కమీషన్ సమావేశం లోతైన చర్చలు

డీకే చాటింపు ప్రతినిధి,(హైదరాబాద్): వెనుకబడిన తరగతుల కులాల సాంప్రదాయవృత్తుల ఆధునీకీకరణ, స్థిరమైన ఆదాయ మార్గాల పై శుక్రవారం బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్,డాక్టర్ బాలలక్ష్మి రంగు, కమిషన్ మెంబర్ సెక్రెటరీబి. బాల మాయ దేవి ల ఆధ్వర్యంలో కీలకమైన,లోతైన చర్చ జరిగింది.వెనుకబడిన తరగతుల శాఖకు చెందిన వివిధ కుల కార్పోరేషన్లు ఫెడరేషన్ల అధికారులతో బీసీ కమిషన్ సమావేశమై సాంప్రదాయ కులవృత్తులకు సుస్థిర ఆదాయ మార్గాలను కల్పించే విధంగా, ఆయా వృత్తుల ఆధునీకీకరణ ఆవశ్యకత తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించింది. అధికారులు వివిధ కులవృత్తుల కొరకు ఇప్పటివరకు తీసుకున్న తీసుకోవాల్సిన చర్యలను కమిషన్‌కు వివరించారు. ఈ సందర్భంగా వివిధ కులవృత్తులలో అనుసరిస్తున్న ప్రగతిశీల విధానాలను క్షేత్రస్థాయిలో పర్యటించి అధ్యయనం చేయాలని కమిషన్ నిర్ణయించింది.

ఇందుకోసం రాష్ట్రం లోపల, ఇతర రాష్ట్రాలలో అవసరమైతే ఇతర దేశాలలో అవలంబిస్తున్న నూతన విధానాలను పరిశీలించాలని కమిషన్ నిర్ణయించింది. ఈ అంశం పై సంబంధిత అధికారులు, వివిధ సంస్థలతో చర్చలు జరపాలని, కుల ప్రతినిధుల నుండి సలహాలు సూచనలు తీసుకోవాలని కమిషన్ నిర్ణయించింది. సమావేశంలో వెనుకబడిన తరగతుల శాఖకు చెందిన సీనియర్ అధికారులు కె. అలోక్ కుమార్, డాక్టర్ మల్లయ్య బట్టు, యం. ఇందిర, డి. శ్రీనివాస్ రెడ్డి, ఉ దయ్ ప్రకాష్, డాక్టర్ మామిడి హరికృష్ణ కమిషన్ అధికారులు స్పెషల్ ఆఫీసర్ కుమారి ఎన్. సునీత, సెక్షన్ ఆఫీసర్లు ఇర్ఫాన్ బిన్ ఖలీద్, జి. సతీష్ కుమార్, రీసర్చ్ ఆఫీసర్ జి. లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



బంగారం, వెండి ధరలు భారీగా పతనం...



బంగారం, వెండి ప్రియులకు శుభవార్త చెబుతూ.. మరోసారి భారీగా పతనం అయ్యాయ.. ట్రేడింగ్ ప్రారంభమైన వెంటనే బంగారం, వెండి ధరలు భారీగా పడిపోయాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఓఅచీ)లో ఫ్యూచర్స్ ట్రేడింగ్ మొదలైన కొద్దిసేపటికే రెండు విలువైన లోహాల ధరలు ఒక్కసారిగా దిగివచ్చాయి. ముఖ్యంగా వెండి ధరలో భారీ పతనం నమోదైంది. కిలో వెండి ధర రూ.4,500కు పైగా తగ్గడంతో ఇన్వెస్టర్ల దృష్టి ఈ పతనంపై పడింది. ఓఅచీలో డిసెంబర్ 4 డెలివరీకి సంబంధించిన వెండి ఫ్యూచర్స్ ధర ట్రేడింగ్ ప్రారంభంలో కిలోకు రూ.2,30,221కు పడిపోయింది. అంతకుముందు ట్రేడింగ్ రోజైన బుధవారం వెండి ధర రూ.2,34,786 వద్ద ముగిసింది. దీంతో ఒక్కసారిగా కిలో వెండి ధర రూ.4,565 మేర తగ్గింది. ఈ తాజా పతనంతో వెండి ధర తన జీవితకాల గరిష్ఠ స్థాయి నుంచి మరింత దిగివచ్చింది. ఈ ఏడాది జనవరి చివరి వారంలో వెండి ధర తొలిసారిగా కిలోకు రూ.4 లక్షల స్థాయిని దాటి చారిత్రక గరిష్ఠమైన రూ.4,20,048కు చేరుకుంది. ప్రస్తుత ధరతో పోలిస్తే ఆ గరిష్ఠ స్థాయి నుంచి కిలో వెండి దాదాపు రూ.1,89,827 మేర తగ్గింది. వెండి మాత్రమే కాకుండా బంగారం ధర కూడా గురువారం ట్రేడింగ్ ప్రారంభంలో ఒక్కసారిగా తగ్గింది. ఓఅచీలో అక్టోబర్ 5 డెలివరీకి సంబంధించిన 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు బుధవారం రూ.1,52,470 వద్ద ముగిసింది. గురువారం మార్కెట్ ప్రారంభంతో అది రూ.1,50,483కు పడిపోయింది. దీంతో 10 గ్రాముల బంగారం ధర రూ.1,987 మేర తగ్గింది. ఒక్కరోజు ట్రేడింగ్ ప్రారంభంలోనే దాదాపు రూ.2,000 తగ్గడం గమనార్హం. ఇక, సెప్టెంబర్ నెలలో ఇప్పటివరకు బంగారం ధరలో గణనీయమైన తగ్గుదల నమోదైంది. ఆగస్టు 31న మార్కెట్ ముగిసే సమయానికి 10 గ్రాముల బంగారం ధర రూ.1,54,460 వద్ద ఉంది.

నమోదైన రూ.1,50,483 ధరతో పోలిస్తే ఆ స్థాయి నుంచి ఇప్పటివరకు బంగారం ధర రూ.3,977 మేర తగ్గింది. అయితే ఇవి ఓఅచీలో నమోదైన ఫ్యూచర్స్ ధరలు. దేశీయ రిటైల్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు నగరం, ఆభరణాల స్వచ్ఛత, మేకింగ్ ఛార్జీలు, పన్నులు తదితర అంశాల ఆధారంగా మారవచ్చు.

ఇక, హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.600 మేర తగ్గి.. రూ.1,52,840కి దిగి వచ్చింది.. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర కూడా రూ.550 తగ్గి రూ.1,40,100కి పడిపోయింది.. మరోవైపు కిలో వెండి ధర రూ.2,50,000గా ఉంది.

అడిడాస్‌లో 50% ఉద్యోగాల కోత..



ప్రముఖ స్పోర్ట్స్‌వేర్ దిగ్గజం అడిడాస్ గురుగ్రామ్‌లోని తన ఇండియా టెక్ హబ్ ఉద్యోగులకు భారీ షాక్ ఇచ్చింది. కంపెనీలోని టెక్నాలజీ విభాగానికి చెందిన సిబ్బందిని భారీగా తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ప్రభావంతో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, డేటా సైంటిస్టులు, డేటా ఇంజనీర్లు తమ ఉద్యోగాలను కోల్పోతున్నారు. వ్యాపారంలో మారుతున్న అవసరాలకు అనుగుణంగా తమ ఆపరేటింగ్ మోడల్‌ను మార్చుకునే క్రమంలోనే ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదని 'వోకల్ట్' పత్రికకు ఇచ్చిన ప్రకటనలో అడిడాస్ ధృవీకరించింది. ప్రతికూల పరిస్థితుల్లో కూడా కంపెనీకి సేవలందించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపిన అడిడాస్, లేఆఫ్స్‌తో ప్రభావితమైన సిబ్బందికి ట్రాన్సిషన్ అసిస్టెన్స్ ద్వారా పూర్తి మద్దతు అందిస్తామని స్పష్టం చేసింది. తమ సంస్థాగత నిర్మాణాన్ని మరింత సరళతరం చేయడంతో పాటు క్రిటికల్ సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడానికే ఈ మార్పులు చేస్తున్నామని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సాంకేతికంగా బలపడేందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నామని కంపెనీ పేర్కొంది. అడిడాస్ ఎంతమందిని తొలగిస్తున్నామనేది అధికారికంగా వెల్లడించనప్పటికీ, గురుగ్రామ్‌లోని ఇండియా టెక్ హబ్‌లో ఉన్న సుమారు 700 మంది ఉద్యోగుల్లో దాదాపు 350 మందికి పైగా సిబ్బందిని సాగనంపుతున్నట్లు తెలుస్తోంది. అంటే ఈ సెంటర్‌లోని మొత్తం వర్క్‌ఫోర్స్‌లో దాదాపు 45 నుంచి 50 శాతం మందిపై ఈ లేఆఫ్స్ ప్రభావం పడనుంది. సెప్టెంబర్ 15న నిర్వహించిన టౌన్ హాల్ సమావేశంలో యాజమాన్యం ఈ లేఆఫ్స్ విషయాన్ని ఉద్యోగులకు స్వయంగా వెల్లడించింది. ప్రభావితమైన సిబ్బందిని కంపెనీ రెండు గ్రూప్‌లుగా విభజించింది. ఇందులో మొదటి గ్రూప్‌లోని ఉద్యోగులకు అదే రోజున నేరుగా ఎగ్జిట్ లెటర్లు ఇచ్చేయగా, రెండో గ్రూప్‌లోని వారిని డిసెంబర్ వరకు విధులు నిర్వర్తించాలని కోరింది. వీరు తమ బాధ్యతలను ఇతర టెక్నాలజీ హబ్‌ల సహోద్యోగులకు హ్యాండోవర్ చేయాల్సి ఉంటుంది. అలాగే ఈ సమయాన్ని ఉపయోగించుకుని కంపెనీలోని ఇతర విభాగాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవడానికి వారికి అవకాశం కల్పించారు. ఒకవేళ డిసెంబర్ నాటికి వారు కంపెనీలో వేరే ఉద్యోగం సాధించలేకపోతే, డిసెంబర్ 15నే వారి చివరి పనిదినంగా అడిడాస్ నిర్ణయించింది. అయితే వీరికి ఇచ్చే సెవెరెన్స్ ప్యాకేజీ, నోటీస్ పీరియడ్ పే లేదా రీడిప్లాయ్‌మెంట్ సపోర్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు.

కోయకుండానే కన్నీళ్లు తెప్పిస్తున్న ఉల్లి.. 94 శాతం పెరిగిన ధరలు..



వంటింట్లో నిత్యం ఉపయోగించే ఉల్లిపాయల ధరలు మరోసారి సామాన్యులకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. దేశంలోని పలు మార్కెట్లలో కిలో ఉల్లిపాయలు రూ.60 నుంచి రూ.70 వరకు పలుకుతున్నాయి. మరోవైపు ప్రభుత్వం బఫర్ స్టాక్ నుంచి కిలోను రూ.35కే విక్రయిస్తున్నప్పటికీ, ఆ ధరకు ఉల్లిపాయలు అన్ని మార్కెట్లలోనూ వినియోగదారులకు అందుబాటులోకి రావడం లేదు. బుధవారం రోజు దేశవ్యాప్తంగా ఉల్లిపాయల సగటు చిల్లర ధర కిలోకు రూ.53.84గా నమోదైంది. గత ఏడాది ఇదే సమయంలో కిలో ధర రూ.27.71గా ఉండేది. అంటే ఏడాది వ్యవధిలో ఉల్లిపాయల సగటు చిల్లర ధర దాదాపు 94 శాతం పెరిగింది. అదే రోజు సగటు టోకు ధర కిలోకు రూ.45.65గా నమోదైంది. ఉల్లి ధరల పెరుగుదలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ఆగస్టు 24 నుంచి ప్రైస్ స్టెబిలైజేషన్ ఫండ్ కింద ఉన్న బఫర్ ఉల్లిపాయలను మార్కెట్‌లోకి విడుదల చేయడం ప్రారంభించింది. ఔఅఅఈ, ఔంఈఇఆ, కేంద్రీయ భండార్ రిటైల్ కేంద్రాలు, మొబైల్ వ్యాన్ల ద్వారా కిలో ఉల్లిపాయలను రూ.35కే విక్రయిస్తున్నారు. అయితే బఫర్ స్టాక్ నుంచి సరఫరా చేసిన ఉల్లిపాయలు ప్రతి మార్కెట్‌కు, ప్రతి వినియోగదారుడికి సమానంగా చేరకపోవడం సమస్యగా మారిపోయింది.. ఉత్పత్తి ప్రాంతాల నుంచి ప్రధాన వినియోగ కేంద్రాలకు బఫర్ ఉల్లిపాయలను తరలించడంలో రవాణా, పంపిణీ సవాళ్లు ఉన్నాయి. అందుకే ఒకవైపు ప్రభుత్వం రూ.35కే విక్రయిస్తుండగా, మరోవైపు సాధారణ వినియోగదారులు బహిరంగ మార్కెట్‌లో దాదాపు రెండింతల ధర చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉల్లి ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం బఫర్ స్టాక్ సరఫరాను 19 నగరాలకు విస్తరించింది. ఉత్పత్తి ప్రాంతాల నుంచి ప్రధాన వినియోగ కేంద్రాలకు ఉల్లిపాయలను తరలించేందుకు రైల్వే ర్యాక్‌లు, 'కాండా ఎక్స్‌ప్రెస్', 30కి పైగా ట్రక్కులను వినియోగిస్తోంది.

నాసిక్ నుంచి పంపిన రైలు ర్యాక్‌ల ద్వారా ఢిల్లీ, చెన్నై తదితర ప్రాంతాలకు ఉల్లిపాయలు చేరాయి. కొన్ని మార్కెట్లలో బఫర్ ఉల్లిపాయల సరఫరాతో ధరలు తగ్గినట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే మరిన్ని మార్కెట్లలో కూడా ప్రభుత్వ ధరకు ఉల్లిపాయలు అందుబాటులోకి వస్తేనే సామాన్య వినియోగదారులకు మరింత ఉపశమనం లభించే అవకాశం ఉంది.

ఉల్లిపాయల ధరల పెరుగుదలకు కాలానుగుణ సరఫరా పరిస్థితులు ప్రధాన కారణాల్లో ఒకటిగా ఉన్నాయి. రబీ సీజన్‌లో నిల్వ చేసిన ఉల్లిపాయలు క్రమంగా తగ్గిపోతుండగా, కొత్త ఖరీఫ్ పంట మార్కెట్లకు చేరేందుకు కొంత సమయం పడుతుంది. ఈ రెండు పంటల మధ్య ఉండే కాలంలో సరఫరాపై ఒత్తిడి పెరగడం సాధారణంగా ఉల్లిపాయల ధరలను ప్రభావితం చేస్తుంది. ప్రభుత్వం కూడా సెప్టెంబర్ నుంచి డిసెంబర్ మధ్య ఉండే ఈ కొరత కాలంలో బఫర్ నిల్వల నుంచి ఉల్లిపాయలను విడుదల చేస్తూ సరఫరాను పెంచే చర్యలు చేపడుతోంది. తాజా పరిస్థితుల్లో కూడా ఇదే విధానాన్ని అనుసరిస్తోంది. ఈ ఏడాది ఖరీఫ్ ఉల్లిపాయల సాగు, కొత్త పంట రాకపైనా ఆందోళనలు వ్యక్తమయ్యాయి. మహారాష్ట్రలోని నాసిక్ ప్రాంతంలో విత్తనాలు వేయడం ఆలస్యమైనట్లు ప్రభుత్వం గతంలో పేర్కొంది. కర్ణాటకలోని చిత్రదుర్గ-చల్లకెరె ప్రాంతంలో కూడా సాగు సాధారణ స్థాయిలో కేవలం 60శాతం మేరకు ఉందని అంచనాలు వెలువడ్డాయి. కొత్త పంట మార్కెట్‌కు ఆలస్యంగా వస్తే ఇప్పటికే తగ్గుతున్న రబీ నిల్వలపై మరింత ఒత్తిడి పడే అవకాశం ఉంది. మరోవైపు.. ఉల్లిపాయల ధరలపై విత్తనాలు, నిల్వలు మాత్రమే కాకుండా వాతావరణ పరిస్థితులు కూడా ప్రభావం చూపుతున్నాయి. రుతుపవనాల పరిస్థితులు, వర్షాలు, పంట రాకలో మార్పులు సరఫరాను ప్రభావితం చేయవచ్చు. అదే సమయంలో కొంతమంది వ్యాపారుల ఊహాజనిత కొనుగోళ్లు మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేస్తున్నాయని ప్రభుత్వం గతంలో పేర్కొంది. 2026-27 సంవత్సరానికి ప్రభుత్వం 2 లక్షల టన్నుల రబీ ఉల్లిపాయలను బఫర్ స్టాక్‌గా సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో సుమారు 1.21 లక్షల టన్నులను ఇప్పటికే సేకరించింది.

పెట్రోల్, డీజిల్‌పై విండ్‌ఫాల్ ట్యాక్స్ తగ్గింపు



అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో.. క్రూడాయిల్ ధర క్రమంగా పెరుగుతోన్న వేళ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ఎగుమతులపై విధించే విండ్‌ఫాల్ పన్నును కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. కొత్త పన్ను రేట్లు సెప్టెంబర్ 16వ తేదీ నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ రేట్లు తదుపరి పక్షం రోజుల పాటు కొనసాగనున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ప్రతి రెండు వారాలకు ఒకసారి విండ్‌ఫాల్ పన్ను రేట్లను సమీక్షిస్తూ ఉంటుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. డీజిల్ ఎగుమతులపై గతంలో లీటరుకు రూ.25గా ఉన్న విండ్‌ఫాల్ పన్నును రూ.20కి తగ్గించారు. అంటే లీటరుకు రూ.5 మేర పన్ను తగ్గింది. అదే సమయంలో ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (యఈ) ఎగుమతులపై పన్నును లీటరుకు రూ.19 నుంచి రూ.15కు తగ్గించారు. యఈపై లీటరుకు రూ.4 మేర పన్ను తగ్గింది. పెట్రోల్ ఎగుమతులపై కూడా పన్నును గణనీయంగా తగ్గించారు. గతంలో లీటరుకు రూ.1.50గా ఉన్న ఎగుమతి సుంకాన్ని ఇప్పుడు 50 పైసలకు తగ్గించారు. దీంతో పెట్రోల్ ఎగుమతులపై పన్ను భారం లీటరుకు రూ.1 మేర తగ్గింది. ఈ తాజా నిర్ణయంతో దేశయంగా ఎలాంటి ప్రభావం ఉండదు.. విండ్‌ఫాల్ పన్ను తగ్గింపు దేశంలో విక్రయించే పెట్రోల్, డీజిల్‌కు వర్తించదు. దేశీయ వినియోగం కోసం విక్రయించే ఇంధనాలపై ప్రస్తుతం అమల్లో ఉన్న పన్ను రేట్లలో ఎలాంటి మార్పు లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కాబట్టి తాజా నిర్ణయం ప్రధానంగా పెట్రోల్, డీజిల్, యఈ ఎగుమతులపై విధించే పన్నుకే పరిమితమవుతుంది. విండ్‌ఫాల్ ట్యాక్స్ అనేది కంపెనీలకు అనూహ్యంగా లేదా అసాధారణ స్థాయిలో అధిక లాభాలు వచ్చినప్పుడు వాటిపై విధించే అదనపు పన్ను. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తుల ధరలు భారీగా పెరిగినప్పుడు చమురు కంపెనీలకు అధిక లాభాలు వచ్చే అవకాశం ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆ లాభాలపై ప్రభుత్వం అదనపు పన్ను విధిస్తుంది. పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో అంతర్జాతీయ ధరలు పెరిగినప్పుడు దేశీయంగా లభించే ఇంధనాన్ని కంపెనీలు పెద్ద మొత్తంలో ఎగుమతి చేయకుండా చూడటం, దేశంలో తగినంత సరఫరాను కొనసాగించడం విండ్‌ఫాల్ ట్యాక్స్ ప్రధాన ఉద్దేశాల్లో ఒకటి. అంతర్జాతీయ, దేశీయ మార్కెట్ల మధ్య ధరల వ్యత్యాసాన్ని కంపెనీలు ఎగుమతుల కోసం ఉపయోగించుకునే అవకాశాన్ని కూడా ఇది తగ్గిస్తుంది. పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రభుత్వం 2026 మార్చి 27 నుంచి డీజిల్, యఈ ఎగుమతులపై విండ్‌ఫాల్ పన్నును విధించింది. ఆ తర్వాత అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ప్రతి రెండు వారాలకు ఒకసారి పన్ను రేట్లను సవరించింది. పెట్రోల్ ఎగుమతులపై ఈ సుంకాన్ని మే 16 నుంచి అమలు చేసింది.

పండగల వేళ సామాన్యుడికి ఊరట.. వంటనూనెలపై దిగుమతి కేంద్రం కీలక అడుగు!



పండగల వేళ సామాన్యుడి వంటగదిపై ధరల భారం పడకుండా చూసేందుకు భారత ప్రభుత్వం కీలక అడుగు వేసే యోచనలో ఉంది. రాబోయే సెప్టెంబర్-నవంబర్ పండగల సీజన్‌లో తీపి పదార్థాలు, పిండివంటలు, స్నాక్స్ వాడకం పెరిగి ఎడిబుల్ ఆయిల్‌కు తీవ్ర డిమాండ్ ఏర్పడుతుంది. అయితే, గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుతం దేశంలో వంటనూనెల ధరలు దాదాపు 20 శాతానికి పైగా పెరిగి ఆహార ద్రవ్యోల్బణాన్ని పెంచేస్తున్నాయి. ఆగస్టులో కూడా రిటైల్ ద్రవ్యోల్బణం వేగవంతమవ్వడానికి ఈ ఆహార ధరల పెరుగుదలే ప్రధాన కారణమైంది. ఈ నేపథ్యంలోనే దేశీయంగా ధరలను అదుపులోకి తెచ్చి, వినియోగదారులకు ఉపశమనం కలిగించేందుకు వంటనూనెలపై దిగుమతి సుంకాలను తగ్గించాలని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు రాయిటర్స్ కథనం పేర్కొంది. ప్రపంచంలోనే అత్యధికంగా వంటనూనెలను దిగుమతి చేసుకునే భారత్, తన దేశీయ అవసరాలలో దాదాపు మూడింట రెండు వంతులను విదేశాల నుంచే పొందుతోంది. ముఖ్యంగా మలేషియా, ఇండోనేషియా, అర్జెంటీనా, రష్యా, ఉక్రెయిన్ వంటి దేశాల నుంచి పామ్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను భారీగా దిగుమతి చేసుకుంటోంది. అయితే, ఒకవైపు పండగల వేళ వినియోగదారులను ఆదుకుంటూనే, మరోవైపు దేశీయ నూనెగింజల రైతుల ప్రయోజనాలను కాపాడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. అందుకే సుంకాల్లో భారీ కోత విధించకుండా, ప్రాథమిక దిగుమతి సుంకాన్ని సుమారు 5 శాతం వరకు తగ్గించే అవకాశం ఉందని పరిశ్రమల రంగానికి చెందిన నిపుణులు భావిస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల దేశీయంగా సోయాబీన్ ధరలు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కంటే తగ్గకుండా ఉండి, రైతులకు నష్టం వాటిల్లకుండా ఉంటుంది. ఇదివరకు మే 2025లో భారత ప్రభుత్వం ముడి వంటనూనెలపై ప్రాథమిక దిగుమతి సుంకాన్ని 10 శాతానికి సగానికి తగ్గించింది. దీనికి వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధి సెస్, సోషల్ వెల్ఫేర్ సర్‌ఛార్జ్ కలిపిన తర్వాత క్రూడ్ పామ్ ఆయిల్, సోయా, సన్‌ఫ్లవర్ నూనెలపై మొత్తం ప్రభావవంతమైన దిగుమతి సుంకం 16.5 శాతంగా మారింది. అయితే, గతంలో భారత్ సుంకాలు తగ్గించినప్పుడు అంతర్జాతీయ మార్కెట్‌లో పామ్ ఆయిల్, సోయా ఆయిల్ ధరలు ఒక్కసారిగా పెరిగిన విషయాన్ని నిపుణులు గుర్తుచేస్తున్నారు. ఇప్పుడు మళ్లీ భారత్ దిగుమతి సుంకాలను తగ్గిస్తే, అది ప్రపంచ వంటనూనెల మార్కెట్‌పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. భారత్ నుంచి డిమాండ్ పెరిగితే మలేషియా పామ్ ఆయిల్, అమెరికా సోయా ఆయిల్ ఫ్యూచర్స్ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందనే అందోళన కూడా ఉంది.

దేశంలో అత్యంత ఆకర్షణీయమైన ఎంప్లాయర్‌గా గూగుల్



రాండ్‌స్టాడ్ ఎంప్లాయర్ బ్రాండ్ రీసెర్చ్ (ఆర్ఈబీఆర్)-2026 నివేదిక ప్రకారం, దేశంలో అత్యంత ఆకర్షణీయమైన ఎంప్లాయర్ బ్రాండ్‌గా గూగుల్ అగ్ర స్థానంలో నిలిచింది. తర్వాతి స్థానాల్లో టాటా గ్రూప్, అమెజాన్ నిలిచాయి. టాప్-10 జాబితాలో శాంసంగ్ ఇండియా, ఇన్ఫోసిస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటీసీ గ్రూప్, హిందుస్థాన్ యూనిలివర్, మహీంద్రా అండ్ మహీంద్రా, డెల్ టెక్నాలజీస్ కూడా చోటు దక్కించుకున్నాయి. 34 దేశాల్లోని 1.75 లక్షల మందికి పైగా, భారత్‌లో దాదాపు 3,500 మంది ఉద్యోగుల అభిప్రాయాల ఆధారంగా రూపొందించిన ఈ నివేదికలో మరో కీలక అంశం కూడా వెలుగులోకి వచ్చింది. భారత్‌లో 46 శాతం మంది ఉద్యోగులు వచ్చే ఆరు నెలల్లో ఉద్యోగం మార్చాలని యోచిస్తుండగా, 32 శాతం మంది ఇప్పటికే గత ఆరు నెలల్లో ఉద్యోగం మార్చినట్లు సర్వే వెల్లడించింది. ఉద్యోగులు కంపెనీని ఎంపిక చేసుకునేటప్పుడు పని-వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యత, సమాన అవకాశాలు, కెరీర్ వృద్ధి, మంచి జీతభత్యాలు, సంస్థ ప్రతిష్ఠ వంటి అంశాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు నివేదిక తెలిపింది. ముఖ్యంగా డిజిటల్ రంగ ఉద్యోగులు మాత్రం వర్క్-లైఫ్ బ్యాలెన్స్ కంటే పోటీ స్థాయిలో వేతనానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని, కెరీర్‌లో పురోగతి కనిపించకపోతే ఉద్యోగం మారేందుకు వెనుకాడరని పేర్కొంది. రాండ్‌స్టాడ్ ఇండియా ఎండీ నారాయణ్ అయ్యర్ మాట్లాడుతూ, ప్రతిభను ఆకర్షించడం మాత్రమే కాదు, దీర్ఘకాలం నిలబెట్టుకోవాలంటే సంస్థలు ఉద్యోగుల అంచనాలకు అనుగుణంగా తమ ప్రతిభ నిర్వహణ వ్యూహాలను మార్చుకోవాల్సిన అవసరం ఉంది. వృద్ధి అవకాశాలు, న్యాయమైన పని సంస్కృతి, మంచి వేతనం, స్పష్టమైన కెరీర్ మార్గం కల్పించగల సంస్థలే ముందంజలో నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు.

కొత్త జెన్ జీ ఓటర్లు....మూడు కోట్ల మంది

న్యూఢిల్లీ, : కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) 2025లో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ప్రక్రియను ప్రారంభించినప్పటి నుంచి 18 నుంచి 28 ఏళ్ల వయస్సు గల (కేటగిరీకి చెందిన దాదాపు 2.73 కోట్ల మంది కొత్తగా ఓటర్ల జాబితాలో చేరినట్లు అధికారులు వెల్లడించారు. వార్షిక సమగ్ర సమీక్ష నిర్వహించకపోవడం వల్ల యువ ఓటర్ల నమోదు నిలిచిపోయిందంటూ వస్తున్న కథనాల నడుమ ఈ గణాంకాలు వెలువడ్డాయి. అయితే, ఈ ప్రచారానని ఈసీ అధికారులు ఖండించారు. వార్షిక సమీక్షతో సంబంధం లేకుండా అర్హులైన పౌరులు నిరంతరం తమ పేర్లను నమోదు చేసుకునేందుకు 'సబ్‌స్క్రిప్షన్ పద్ధతి/ కంటిన్యూ అప్‌డేట్' అందుబాటులో ఉందని స్పష్టం చేశారు.ఈ 2.73 కోట్లలో తొలిసారి ఓటు హక్కు పొందిన వారితో పాటు, ఇప్పటికే అర్హత ఉండి ఇటీవల జాబితాలో చేరిన లేదా వివరాలను అప్‌డేట్ చేసుకున్న 18-28 ఏళ్ల మధ్య యువకులు కూడా ఉన్నారని తెలిపారు. "ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950, సెక్షన్ 14లో 2021లో చేసిన సవరణ ప్రకారం ఓటర్ల జాబితాలో పేరు లేనివారు లేదా జనవరి 1, ఏప్రిల్ 1, జులై 1, అక్టోబర్ 1 నాటికి 18 ఏళ్లు నిండే ప్రతి పౌరుడూ ఎలాంటి సమీక్ష ప్రక్రియ కోసం వేచి చూడాల్సిన అవసరం లేకుండానే నిరంతర అప్‌డేట్ విధానం ద్వారా పేరు నమోదు చేసుకోవచ్చు. స్పెషల్ సమరీ రివిజన్ , స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ రెండూ సెక్షన్ 21(3) కింద చేపట్టే ఆప్షన్ ప్రక్రియలు మాత్రమే.ఈ రెండింటినీ ఒకేసారి నిర్వహించాలనే చట్టబద్ధమైన నిబంధనేదీ లేదు" అని అధికారులు వివరించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 14(బీ)కి చేసిన సవరణ తర్వాత ఈ నాలుగు అర్హత తేదీలను అందుబాటులోకి తెచ్చారు. ఈ నాలుగు తేదీలలో ఏ రోజైనా 18 ఏళ్లు పూర్తి చేసుకునే పౌరులు ముందుగానే 'ఫారం 6' ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుదారుడికి అర్హత వయస్సు వచ్చే త్రైమాసికంలో ఆ దరఖాస్తును పరిశీలిస్తారు.తుది ఓటర్ల జాబితా ప్రచురణ తర్వాత కూడా నిరంతర అప్‌డేట్ ప్రక్రియ కొనసాగుతుందని, కాబట్టి తదుపరి సమీక్ష వరకు ఆగాల్సిన పనిలేదని ఎన్నికల సంఘం తెలిపింది. కొత్త ఓటరు నమోదు కోసం 'ఫారం 6'ను కేటాయించారు.బిహార్‌లోని ఎస్ఐఆర్ ప్రక్రియ తర్వాత నవంబర్ 2025లో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అలాగే ఈ ఏడాది అసోం, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరిలలో కూడా ఓటర్ల జాబితా సవరణ పూర్తి చేసి అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించారు. ఎస్ఐఆర్, ఎస్ఎస్ఆర్, నిరంతర అప్‌డేట్ అనేవి వేర్వేరు ప్రక్రియలని ఈసీ స్పష్టం చేసింది. ఎస్ఐఆర్ సమయంలోనూ 18-28 ఏళ్ల వయస్సు వారిలో 2.73 కోట్ల మంది కొత్తగా చేరడం యువ ఓటర్ల నమోదు ఆగిపోలేదనడానికి నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు.

సౌత్ లో పవర్ ఎమెర్జెన్సీ...

బెంగళూరు, హైదరాబాద్, : దక్షిణ భారతదేశాన్ని మునుపెన్నడూ లేని విధంగా తీవ్రమైన విద్యుత్ సంక్షోభం వెంటాడుతోంది. పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న ఎల్ నినో ప్రభావంతో సాధారణం కంటే ముందే ఎండలు తీవ్రరూపం దాల్చడం, ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరడం దక్షిణ భారత గ్రిడ్‌ను పెను ఒత్తిడిలోకి నెట్టేసింది. సాధారణంగా మార్చి, ఏప్రిల్ తర్వాత పెరిగే పీక్ డిమాండ్.. వర్షాభావం కారణంగా వర్షాకాలంలోనే అనూహ్యంగా గరిష్ట స్థాయిలను తాకింది. వ్యవసాయ పంపుసెట్లకు రికార్డు స్థాయిలో విద్యుత్ వాడకం పెరగడం, గృహ, వాణిజ్య రంగాల్లో ఎయిర్ కండిషనర్ల వినియోగం విపరీతంగా పెరిగిపోవడంతో దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లతో పాటు కేరళలోనూ విద్యుత్ సమతుల్యత దెబ్బతిని గ్రిడ్ నిర్వహణ అధికార యంత్రాంగానికి పెను సవాలుగా మారింది.పారిశ్రామిక హబ్‌గా ఉన్న తమిళనాడులో పరిస్థితి రోజురోజుకూ చేయిదాటుతోంది. రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా పీక్ డిమాండ్ ఏకంగా 19,000 నుంచి 20,000 మెగావాట్లకు పైగా చేరుకోవడంతో ఉత్పత్తి, వినియోగానికి మధ్య తీవ్ర అంతరం ఏర్పడింది. సెంట్రల్ గ్రిడ్ నుంచి కేటాయింపులు తగ్గడం, థర్మల్ ప్లాంట్లలో సాంకేతిక అంతరాయాలు తోడవడంతో పారిశ్రామిక ప్రాంతాలు, గ్రామీణ జిల్లాల్లో అనధికారికంగా విద్యుత్ కోతలు అమలవుతున్నాయి. రోజుకు 4 నుంచి 6 గంటల పాటు సరఫరా నిలిచిపోతుండటంతో ఎంఎస్ఎంఈ రంగం తీవ్రంగా నష్టపోతోంది. బహిరంగ మార్కెట్లో యూనిట్ విద్యుత్ ధర గరిష్ట పరిమితి అయిన రూ. 10 లకు చేరినప్పటికీ, విద్యుత్ కొనుగోలుకు రాష్ట్ర డిస్కమ్‌లకు ఆర్థిక భారం మోయలేని స్థాయికి చేరింది.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా , వేగంగా విస్తరిస్తున్న గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గృహ వినియోగం కలగలిసి పీక్ డిమాండ్ రికార్డు స్థాయిలో 15,500 మెగావాట్లను దాటి దూసుకెళ్తోంది. దీంతో క్షేత్రస్థాయిలో వ్యవసాయ ఫీడర్లకు రాత్రి వేళల్లో సరఫరా కుదింపులు, గ్రామీణ ప్రాంతాల్లో లోడ్ రిలీఫ్ అనివార్యమవుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి కూడా భిన్నంగా లేదు. రాష్ట్ర పీక్ డిమాండ్ దాదాపు 240 మిలియన్ యూని కు చేరుకోవడంతో ప్రభుత్వం అదనపు విద్యుత్‌ను అధిక ధరలకు ఎక్స్ఛేంజీల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోంది. బొగ్గు నిల్వల కొరత, థర్మల్ ఉత్పత్తిపై ఒత్తిడి వల్ల ఏపీలోని గ్రామీణ, పట్టణ శివారు ప్రాంతాల్లో లోడ్ షెడ్డింగ్ సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లోని సంక్షోభం పూర్తిగా హైడ్రో పవర్ వైఫల్యంతో ముడిపడి ఉంది. కర్ణాటక విద్యుత్ అవసరాల్లో కీలక పాత్ర పోషించే లింగనమక్కి, సుపా జలాశయాల్లో నీటిమట్టాలు పాతాళానికి పడిపోవడంతో జలవిద్యుత్ ఉత్పత్తి దాదాపు 40 శాతం మేర పడిపోయింది.

దీంతో బెంగళూరు ఐటీ కారిడార్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే తీవ్రమైన విద్యుత్ కోతలు మొదలయ్యాయి. ఇక తన విద్యుత్ అవసరాలలో 70 శాతానికి పైగా జలవిద్యుత్‌పైనే ఆధారపడే కేరళ పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. రాష్ట్ర ప్రధాన జలాశయమైన ఇడుక్కి తో పాటు ఇతర డ్యామ్‌లలో నీటి నిల్వలు 30 శాతానికి కంటే తక్కువకు పడిపోయాయి. రోజువారీ డిమాండ్ 100 మిలియన్ యూనిట్లను దాటుతుండగా, స్థానిక ఉత్పత్తి పడిపోవడంతో కేరళ విద్యుత్ బోర్డు రోజుకు దాదాపు రూ. 20 కోట్లకు పైగా వెచ్చించి బయట నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోంది.దక్షిణాది మొత్తం ఒక పవర్ ఎమర్జెన్సీ అంచున నిలబడింది. దక్షిణ భారత ప్రాంతీయ గ్రిడ్ మొత్తం డిమాండ్ ఏకంగా 65,000 మెగావాట్లను అధిగమించి కొత్త గరిష్టాలను నమోదు చేస్తోంది. కేంద్రం నుంచి అత్యవసర బొగ్గు కేటాయింపులు పెంచడం, అంతర్-ప్రాంతీయ ట్రాన్స్‌మిషన్ కారిడార్ల ద్వారాఉత్తర భారతం నుంచి మిగులు విద్యుత్‌ను తరలించడం, డిస్కమ్‌లు కఠినమైన డిమాండ్-మేనేజ్‌మెంట్ విధానాలను అమలు చేయక పోతే.. దక్షిణాది రాష్ట్రాలు పరిశ్రమల మూసివేత, భారీ బ్లాక్‌అవుట్‌ల ముప్పును ఎదుర్కోక తప్పదని ఆందోళన కనిపిస్తోంది.

హర్యానా షూటర్ రియల్ స్టోరీ సినిమా కథను తలపించేలా...!

ఛండీఘడ్, : మూడేళ్ల క్రితం జీవితాన్ని తలకిందులు చేసిన ప్రాణాంతక రోడ్డు ప్రమాదం, ఆసుపత్రి ఖర్చుల కోసం చేసిన భారీ అప్పులు ఏవీ అతడి లక్ష్యాన్ని ఆపలేకపోయాయి. హర్యానాకు చెందిన 23 ఏళ్ల యువ షూటర్ కమల్‌జీత్ అసాధారణ మనోధైర్యంతో పోరాడి ఆసియా క్రీడలు 2026లో దేశానికి పసిడి పతకాన్ని అందించాడు. శుక్రవారం ఐచి ప్రిఫెక్చురల్ షూటింగ్ రేంజ్ వేదికగా జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సురుచి సింగ్ ఫోగట్‌తో కలిసి స్వర్ణం గెలుచుకున్నాడు. ఈ పోటీలలో షూటింగ్ విభాగంలో భారత్‌కు ఇదే మొదటి పసిడి కావడం విశేషం. మహిళల క్రికెట్ తర్వాత దేశానికి దక్కిన రెండో స్వర్ణంగా ఇది రికార్డుకెక్కింది. అయితే ఈ విజయం వెనుక కన్నీళ్లు పెట్టించే నిజ జీవిత పోరాటం దాగి ఉంది. 2023లో ట్రైనింగ్ ముగించుకుని సుల్హా గ్రామానికి ఆటోలో వస్తుండగా జరిగిన ఘోర ప్రమాదంలో ఇద్దరు ప్రయాణికులు అక్కడికక్కడే మరణించగా, కమల్‌జీత్ తొడ ఎముక తీవ్రంగా విరిగిపోయింది. గుర్గావ్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో నెల రోజుల పాటు చికిత్స పొందిన సమయంలో అతడి కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడింది. ఉమ్మడి కుటుంబానికి కేవలం రెండెకరాల పొలం మాత్రమే ఉండగా, తండ్రి రతీరామ్ పెయింట్ ఫ్యాక్టరీలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సర్జరీ ఖర్చుల కోసం బంధువులు, స్నేహితుల వద్ద నాలుగు లక్షల రూపాయల వరకు అప్పులు చేయాల్సి వచ్చింది. ఆ ప్రమాదం నుంచి కొడుకు ప్రాణాలతో బయటపడటమే కాక, నేడు దేశానికి ఆసియా క్రీడల్లో స్వర్ణం అందించడం దేవుడిచ్చిన గొప్ప వరమని రతీరామ్ గుర్తుచేసుకున్నాడు.మొదట్లో కమల్‌జీత్ రన్నర్‌గా రాణించి భారత సైన్యంలో చేరాలని కలలు కన్నాడు. అయితే గాయం కారణంగా రన్నింగ్ ఆపేయాల్సి రావడంతో 2019లో బాబాయ్ దినేష్ సోహ్లాట్ అతడిని కోచ్ శక్తిపాల్ అకాడమీకి తీసుకెళ్లాడు. ఖరీదైన ఈ క్రీడను భరించే స్థోమత లేకపోవడంతో కోచ్ ఉచితంగా శిక్షణ ఇచ్చాడు. సొంతంగా పిస్టల్ కొనే స్తోమత లేక అకాడమీలోని ఇతరుల గన్‌తో సాధన చేసేవాడు. ఇంటికి వచ్చిన తర్వాత చేతి బలం, స్థిరత్వం కోసం చేతిలో ఇటుకలు లేదా డంబెల్స్ పట్టుకుని గంటల తరబడి పిస్టల్ పొజిషన్‌ను అనుకరిస్తూ కఠిన సాధన చేశాడు.కమల్‌జీత్ ప్రదర్శించిన నిబద్ధత అతడిని అంతర్జాతీయ స్థాయికి చేర్చింది. 2023 ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ వరల్డ్ కప్‌లో టీమ్ గోల్డ్ సాధించి సత్తా చాటాడు. క్రీడా కోటా ద్వారా ఇండియన్ ఆర్మీలో హవల్దార్‌గా ఉద్యోగం సాధించి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచాడు. గురువారం జరిగిన వ్యక్తిగత 10 మీటర్ల ఫైనల్ బెర్త్ తృటిలో చేజారినప్పటికీ, ఆ నిరాశను అధిగమించి మరుసటి రోజే మిక్స్‌డ్ విభాగంలో అద్భుత ప్రదర్శనతో పోడియంపై అగ్రస్థానంలో నిలిచాడు.


ఇక కౌశిక్ రెడ్డి వంతు..!



కరీంనగర్ : పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అస్త్రంగా చేసుకుని సుప్రీంకోర్టు దాకా న్యాయపోరాటం చేసి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయించడంలో బీఆర్ఎస్ అధిష్ఠానం విజయం సాధించింది. ఇప్పటికి బీఆర్ఎస్ అధికారికంగా మూడు సీట్లను కోల్పోయింది. ఇద్దరు ఎమ్మెల్యేలు చనిపోయారు. మూడో ఎమ్మెల్యే అనర్హతకు గురయ్యారు. మరో ఎమ్మెల్యేను కూడా తగ్గించేందుకు కాంగ్రెస్ సిద్ధమవుతోంది. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి లక్ష్యంగా అనర్హత అస్త్రాన్ని సిద్ధం చేస్తోంది. ఒకే దెబ్బకు రెండు అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు తీసుకొచ్చి బీఆర్ఎస్‌ను ఆత్మరక్షణలోకి నెట్టాలన్నది రేవంత్ రెడ్డి సర్కార్ పక్కా ప్లాన్‌గా కనిపిస్తోంది.శాసనసభ సమావేశాల్లో సీనియర్ నేత, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఉద్దేశించి పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, అనుచిత ప్రవర్తనను కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణించింది. ఈ వ్యవహారంపై ఇప్పటికే శాసనసభ ప్రివిలేజ్ కమిటీ విచారణను ముమ్మరం చేసింది. సభా మర్యాదలు ఉల్లంఘించడం, అసెంబ్లీ సాక్షిగా తోటి సభ్యుడిని అవమానించేలా ప్రవర్తించడంపై కమిటీ నివేదికను సిద్ధం చేస్తోంది. ప్రివిలేజ్ కమిటీ ఇచ్చే సిఫారసుల ఆధారంగా కౌశిక్ రెడ్డిపై శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు లైన్ క్లియర్ అవుతోంది. సభా నియమావళి, శాసనసభ అంతర్గత క్రమశిక్షణ వ్యవహారాల్లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 212 ప్రకారం కోర్టులు నేరుగా జోక్యం చేసుకోలేవన్నది న్యాయ నిపుణుల స్పష్టమైన అభిప్రాయం.గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనూ సరిగ్గా ఇలాంటి సంప్రదాయమే నడిచింది. ఉమ్మడి అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం సమయంలో హెడ్‌ఫోన్స్ విసిరేశారన్న కారణంతో కాంగ్రెస్ నేతలు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్ కుమార్‌ల శాసనసభ సభ్యత్వాలను రద్దు చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు.

న్యాయస్థానాలు సైతం శాసనసభాపతి నిర్ణయాధికారాల పరిధిని పరిగణనలోకి తీసుకుంటూ తీర్పులు ఇచ్చాయి. ఇప్పుడు అదే అస్త్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తిరగేసి ప్రయోగించేందుకు పూర్తి కసరత్తు చేస్తోంది. దానం నాగేందర్ కేసులో టెన్త్ షెడ్యూల్ నిబంధనలతో కోర్టుల ద్వారా బీఆర్ఎస్ ముందడుగు వేస్తే, కౌశిక్ రెడ్డి విషయంలో అసెంబ్లీ విశేషాధికారాల కమిటీ నివేదిక ద్వారా కాంగ్రెస్ తన రాజకీయ పగను తీర్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంది.ఒకవేళ కౌశిక్ రెడ్డిపై అనర్హత వేటు పడితే.. తెలంగాణలో కేవలం ఖైరతాబాద్ మాత్రమే కాకుండా హుజూరాబాద్ నియోజకవర్గంలోనూ ఉపఎన్నిక అనివార్యమవుతుంది. ఒకవైపు హైదరాబాద్ నగరంలో దానంపై వచ్చిన తీర్పును రాజకీయంగా ఎలా ఎదుర్కోవాలో తెలియక బీఆర్ఎస్ తలమునకలవుతుండగా, మరోవైపు కరీంనగర్ జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకమైన హుజూరాబాద్ స్థానంలోనూ ఉపఎన్నికకు వెళ్లాల్సి రావడం గులాబీ పార్టీకి శరాఘాతమే అవుతుంది. దూకుడు ప్రదర్శిస్తున్న కౌశిక్ రెడ్డిని కట్టడి చేయడంతో పాటు, ఆ స్థానాన్ని తిరిగి చేజిక్కించుకుని బీఆర్ఎస్ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయాలని కాంగ్రెస్ భావిస్తోంది. అంతిమంగా, దానంపై వేటు వేయించి సంబరపడేలోపే.. హుజూరాబాద్ రూపంలో బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ డబుల్ షాక్ ఇవ్వడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది.

22ఏ భూములు 1.41 లక్షల ఆస్తులకు విముక్తి



హైదరాబాద్, : ఏళ్ల పాటు లక్షలాది మంది మధ్యతరగతి ప్రజలను తీవ్ర ఇబ్బందులు పడుతున్న నిషేధిత భూముల 22ం చిక్కుముడికి తెలంగాణ ప్రభుత్వం విముక్తి కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా చాలా కాలం నుంచి 22ఏ జాబితాలో కొనసాగుతున్న ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్లకు విముక్తి కల్పిస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 16న శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు.. తాజాగా ఉత్తర్వులు అమల్లోకి వచ్చింది. గురువారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, దామోదర్ రాజనర్సింహ, వివేక్‌లు ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ భేటీ అనంతరం రెవెన్యూశాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్..22ఏ భూములపై కీలక ఉత్తర్వులు జారీ చేశారు.హైదరాబాద్‌తోపాటు పలు జిల్లాల్లో సుమారు 300 కాలనీల్లోని 1.41 లక్షల ఇళ్లు, ప్లాట్లకు ఈ ఉత్తర్వులతో ఉపశమనం లభించనుంది. కేవలం రంగారెడ్డి జిల్లాలోనే 44, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 65 కాలనీలు ఈ జాబితాలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కోర్టు కేసుల తీర్పులు, భూముల వేలం, క్రమబద్ధీకరణల అనంతరం ఏర్పడిన కాలనీల్లో ఇళ్లు నిర్మించుకున్న వారి వివరాలు ఆన్‌లైన్ రికార్డుల్లో అప్‌డేట్ కాకపోవడం వల్ల ఈ సమస్య తలెత్తింది. హైకోర్టు ఆదేశాలతో గత ఏడాది 22ఏ జాబితాను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినప్పుడు కొన్ని నివాసిత ప్రాంతాలు కూడా పొరపాటున ఇందులో చేర్చారు. ఫలితంగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఆందోళన చెందారు.జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ స్థానిక సంస్థల నుంచి చట్టబద్ధమైన అనుమతులు పొంది అభివృద్ధి చేసిన ఖాళీ స్థలాలు, ఇళ్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు 22ఏ జాబితా నుంచి తొలగిస్తారు. దరఖాస్తుదారులు ప్రభుత్వ సంస్థల నుంచి చెల్లుబాటు అయ్యే లేఅవుట్, భవనం లేదా అపార్ట్‌మెంట్ నిర్మాణ అనుమతి పత్రాలను సమర్పించాలి.అనుమతుల అనంతరం రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఏదో ఒక లింక్ డాక్యుమెంట్‌ను చూపించాల్సి ఉంటుంది.ఏవైనా ప్రత్యేక సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు.పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులు మాత్రం ఆయా న్యాయస్థానాల తుది తీర్పులకు లోబడి ఉంటాయి.దశాబ్దాలుగా ప్రజలను వేధిస్తున్న ఈ సమస్యను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరించినట్లు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని, ఇప్పటికే రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని కాలనీల క్రమబద్ధీకరణకు జీవో 118, సింగరేణి కార్మికుల కోసం జీవో 76 జారీ చేశామని గుర్తుచేశారు. భూమి స్వభావం, రికార్డులను పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పరిష్కారం చూపిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ఫామ్ హౌస్ ఫైల్స్...



అని ప్రభుత్వం గట్టిగా నమ్మినప్పుడు, ఆ వివరాలన్నింటినీ అధికారికంగా బయటపెట్టి, ఏ సంవత్సరంలో కొనుగోలు చేశారు, నిధుల మూలాలు ఏంటి అనే దానిపై సమగ్రమైన విచారణ ఎందుకు జరిపించడం లేదు? ఒక ప్రత్యేక విచారణ కమిటీని లేదా సీఐడీ , విజిలెన్స్ విచారణను ఆదేశిస్తే నిజానిజాలు స్పష్టంగా బయటకు వస్తాయి కదా అనేది ప్రధాన సందేహం. శాసనసభ రికార్డులు, భూ రజిస్ట్రేషన్ వివరాలు, ల్యాండ్ సీలింగ్, ఊ 111 నిబంధనల ఉల్లంఘనలు వంటి సాంకేతిక ఆధారాలన్నీ ప్రభుత్వ పరిధిలోనే ఉంటాయి. విచారణ చేపడితే అక్రమాలు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకునే లేదా ఆస్తులను జప్తు చేసే అధికారం ప్రభుత్వానికి ఉంది. కానీ, ఆ దిశగా లీగల్ ప్రాసెస్ ప్రారంభించకుండా కేవలం నాయకులు గేట్ల ముందుకు వెళ్లి ప్రెస్ మీట్లు పెట్టడం వల్ల ఇది చట్టపరమైన పోరాటం కంటే రాజకీయ ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తోంది.మరోవైపు బిఆర్ఎస్ నేతలు ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నారు. తమ ఆస్తుల వివరాలన్నీ క్రమం తప్పకుండా ఆదాయపన్ను శాఖ కు, ఎన్నికల కమిషన్‌కు అఫిడవిట్ల రూపంలో సమర్పించామని, అన్నీ పారదర్శకమైనవని వాదిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ హామీల అమలు నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే ఈ ఫామ్‌హౌస్ డ్రామాలు ఆడుతోందని, ధైర్యముంటే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బిఆర్ఎస్ సవాల్ విసురుతోంది. న్యాయపరంగా అక్రమాస్తులను నిరూపించడం సుదీర్ఘమైన ప్రక్రియ. కేవలం ఫామ్‌హౌస్ ఉంది అనగానే అది అక్రమాస్తి అయిపోదు. నిధుల మళ్లింపు లేదా ప్రభుత్వ నిధుల దుర్వినియోగం జరిగినట్లు నిరూపించాల్సి ఉంటుంది. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం చట్టపరమైన సంక్లిష్టతల కంటే, ప్రజా కోర్టులో బిఆర్ఎస్ నేతల నైతికతను దెబ్బతీయడానికే ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఏది ఏమైనా, ఆరోపణలు మీడియాకు పరిమితం కాకుండా అధికారిక విచారణల స్థాయికి వెళ్తేనే ఈ ఫామ్‌హౌస్ లొల్లి కి ఒక ముగింపు దొరుకుతుందని తెలంగాణ ప్రజల భావన.

ఖైరతాబాద్ చుట్టూ రాజకీయాలు!

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాలకు ఇప్పుడు ఖైరతాబాద్ నియోజకవర్గం కేంద్ర బిందువుగా మారింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత వేటు పడడంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. ఇది అధికార కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకంగా మారింది. జీహెచ్ఎంసీ పరిధిలో పట్టు సాధించేందుకు కాంగ్రెస్ పార్టీకి ఇది సరికొత్త రాజకీయ అవకాశాన్ని ఇస్తోంది.2023 శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచిన దానం నాగేందర్, ఆ తర్వాత రాజకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ గూటికి చేరారు. అయితే ఫిరాయింపుల చట్టం వల్ల ఆయన తన ఎమ్మెల్యే పదవిని కోల్పోవాల్సి వచ్చింది. ఇప్పుడు ఈ నియోజకవర్గంలో జరగబోయే ఉపఎన్నిక కేవలం ఒక స్థానానికి పరిమితం కాలేదు. గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంలో పార్టీ సంస్థాగత బలాన్ని పెంచుకోవడానికి, అలాగే బీఆర్ఎస్ బలమైన పునాదులను దెబ్బతీయడానికి కాంగ్రెస్‌కు ఇది పెద్ద అవకాశంగా చెప్పవచ్చు.ఖైరతాబాద్ ఉపఎన్నికలో దానం నాగేందర్ మరోసారి పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఒకవేళ ఆయన గెలిస్తే, కేబినెట్ విస్తరణలో ఆయనకు మంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నాయన్న చర్చ జోరుగా సాగుతోంది. ఇది కాంగ్రెస్ పార్టీకి రెండు ప్రయోజనాలను కల్పించే అవకాశం ఉంది. ఒకటి.. హైదరాబాద్ నగరానికి రాష్ట్ర మంత్రివర్గంలో బలమైన ప్రాతినిధ్యం లభిస్తుంది. రెండు.. మున్నూరు కాపు సామాజిక వర్గానికి మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించినట్లవుతుంది. ప్రస్తుతం కేబినెట్లో ఈ సామాజిక వర్గానికి మంత్రి పదవి లేదు. కొండా సురేఖ తొలగింపు తర్వాత తలెత్తిన రాజకీయ శూన్యతను పూడ్చడానికి ఈ పరిణామం ఉపయోగపడవచ్చు.మరోవైపు ఈ ఉపఎన్నిక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి పెద్ద పరీక్షగా నిలవనుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నగరంలో ఆశించిన స్థాయిలో సీట్లు రాలేదు. ఆతర్వాత జరిగిన సికింద్రాబాద్ కంటోన్మెంట్,, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపొందింది. అయినా.. హైదరాబాద్ రాజకీయాలపై పట్టు సాధించాల్సిన అవసరం సీఎం రేవంత్ రెడ్డికి ఉంది.మరోవైపు.. గతంలో బీఆర్ఎస్‌తో ఎన్నికల అవగాహన కలిగి ఉన్న మజ్లిస్ పార్టీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పలు అంశాల్లో సమర్థిస్తోంది. ఈ మారుతున్న రాజకీయ సమీకరణాల మధ్య.. ఖైరతాబాద్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ఎలాంటి వ్యూహాలు రచిస్తుంది.. అనేది వేచి చూడాలి. ఏది ఏమైనప్పటికీ.. ఖైరతాబాద్ ఉపఎన్నిక ఫలితం తెలంగాణ రాజకీయాల్లో కీలక మార్పులకు నాంది పలకడం ఖాయం.

హైదరాబాద్, : తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ మధ్య ఫామ్‌హౌస్‌లు, అక్రమాస్తుల రగడ తీవ్ర స్థాయికి చేరింది. తెలంగాణ ఉద్యమానికి ముందు సాధారణ మధ్యతరగతి జీవితాలు గడిపిన బిఆర్ఎస్ ముఖ్య నేతలు, పదేళ్ల అధికారంలో విపరీతంగా ఆస్తులు కూడబెట్టారంటూ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఫామ్‌హౌస్ ఫైల్స్ పేరిట క్షేత్రస్థాయి యాత్రలు చేపట్టారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న జాన్వాడ, అజీజ్ నగర్, శంషాబాద్ ప్రాంతాల్లోని ఫామ్‌హౌస్‌ల వద్దకు వెళ్లి మీడియా ముందు బిఆర్ఎస్ నేతల ఆస్తుల వివరాలను ఎండగట్టడం రాజకీయంగా పెద్ద దుమారమే రేపుతోంది.ఈ యాత్రల ప్రధాన ఉద్దేశం ప్రజల్లో ఒక బలమైన రాజకీయ విధానాన్ని బదిలీ చేయడమే. ఉద్యమ సమయంలో మామూలు చెప్పులతో తిరిగిన నాయకులు అధికారంలోకి వచ్చాక వేల కోట్ల ఆస్తులు, విలాసవంతమైన విల్లాలు ఎలా సంపాదించారనే అంశాన

104 నియోజకవర్గాల్లో పావు వంతు ఓట్లు గల్లంతు



వరంగల్ : ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్క ఓటు అత్యంత విలువైనది. దేశ భవిష్యత్తును, నాయకుల గెలుపోటములను నిర్ణయించేది ఓటు హక్కే. అయితే ఇటీవల తెలంగాణలో ఓట్ల గల్లంతు అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సంఘం ఓటరు జాబితాలో సమూల ప్రక్షాళన కోసం సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం రాష్ట్రంలోని మెజారిటీ నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితా నుంచి పెద్ద ఎత్తున పేర్లు మాయమవడం ఎన్నికల ప్రక్రియపై అనేక సందేహాలను రేకెత్తిస్తోంది.తెలంగాణలోని దాదాపు 104 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గత ఎన్నికలతో పోలిస్తే? ప్రతి నాలుగు ఓట్లలో ఒక ఓటు గల్లంతయ్యే ప్రమాదం కనిపిస్తోంది. గైర్హాజరు, శాశ్వతంగా నివాసం మార్చిన వారు, మరణించిన వారు, ఒకటికి మించి ఓట్లు ఉన్నవారు? అనే నిబంధనల కింద ఈ పేర్లను గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ తొలగింపు ప్రక్రియలో కేవలం సాంకేతిక లోపాలు మాత్రమే కాకుండా, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించే అధికారుల తీరుపై కూడా విమర్శలు వస్తున్నాయి. మరణించిన వారిగా చూపిన కేసుల్లో అత్యధిక శాతం మంది ఇతర కారణాల వల్ల తొలగించబడినవారే కావడం గమనార్హం.ఈ ఓట్ల గల్లంతు జాబితాలో మహిళల పేర్లు గణనీయంగా ఉండటం మరో కీలక పరిణామం. తొలగించబడిన ఓట్లలో సగానికి పైగా మహిళలవే ఉండగా, వారిలోనూ వివాహం తర్వాత నివాసాలు మారిన వారు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారే ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. అలాగే, వివిధ వయసుల వారూ ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా యువత ఉన్నత చదువుల నిమిత్తం లేదా ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడంతో వారి పేర్లు జాబితా నుంచి తొలగిపోతున్నాయి.మరోవైపు మైనారిటీ ఓటర్ల తొలగింపు అంశం కూడా రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. కొన్ని నియోజకవర్గాల్లో జనాభా నిష్పత్తితో పోలిస్తే, ఆ వర్గానికి చెందిన పేర్లు తొలగింపు జాబితాలో కొద్దిగా ఎక్కువగా ఉండటం గమనించదగ్గ విషయం. అయితే, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం మతం ఆధారంగా ఓటర్ల జాబితా తయారీ జరగదని, కేవలం పేర్ల ఆధారంగానే అంచనా వేస్తారని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.కొన్ని నిర్దిష్ట పోలింగ్ బూత్‌లలో అత్యధిక సంఖ్యలో ఓట్లు తొలగించబడటం ఆశ్చర్యం కలిగిస్తోంది. రంగారెడ్డి జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో వేల సంఖ్యలో ఓట్లు అన్ ట్రేసబుల్ గా గుర్తించారు. క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ తిరిగి సరైన విచారణ జరపకపోవడం, లేదా ఓటర్లు అందుబాటులో లేనప్పుడు సరైన సమాచారం సేకరించకుండానే ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం దీనికి ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారుఓటరు జాబితా రూపకల్పన అనేది నిరంతరం జరిగే ప్రక్రియ. కానీ, ఈ తరహా భారీ ఎత్తున ఓట్ల గల్లంతు ప్రజల ఓటు హక్కును కాలరాసే ప్రమాదం ఉంది. ప్రజాస్వామ్య బద్ధమైన ఎన్నికల్లో ప్రతి అర్హులైన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా చూసే బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనను మరింత పకడ్బందీగా చేయాలి. పొరపాట్లకు తావు లేకుండా బూత్ స్థాయి అధికారులకు సరైన శిక్షణ ఇవ్వడం, ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనప్పుడు వారికి తగిన సమాచారం అందించడం వంటి చర్యలు చేపట్టాలి. అప్పుడే ప్రజలకు ఎన్నికల వ్యవస్థ పై నమ్మకం బలవడుతుంది, ప్రజాస్వామ్య స్ఫూర్తి పరిఢవిల్లుతుంది.

రేవంత్ రెడ్డిది చేతగానీ.. ఫెయిల్యూర్ సర్కార్

-ప్రభుత్వం పట్టిలేని తనంతో ఏటా 4 వేల మంది పసిపిల్లలు చనిపోతున్నారు

-పరిపాలన చేతకాకపోతే పక్కకు తప్పుకోవాలి -విద్య, వైద్యం విషయంలో ప్రభుత్వంపై యుద్ధం ప్రకటిస్తున్నాం -తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్ : ఆదిలాబాద్ లోని రిమ్స్ లో జరిగిన ఘటనపై బాధపడని వారుండరు. కేవలం ఈ ప్రభుత్వం పట్టిలేని తనం కారణంగానే పిల్లలు మాడిమసయ్యారు. వైద్యం, విద్య విషయంలో ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు.శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ రాష్ట్రంలో విద్య, వైద్య రంగాన్ని సరిచేసుకోవాల్సిన సమయం వచ్చింది. ఈ విషయంలో ప్రజలంతా కూడా బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఆదిలాబాద్ ఘటన తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వ హాస్పిటల్స్ ఉన్న పరిస్థితిపై ఒక మిత్రుడు డేటా పంపించాడు. ఆ డేటా చూసిన తర్వాత రెండు రోజుల పాటు నిద్రపట్టలేదు. అత్యంత భయంకరమైన చేదు వాస్తవాలు అందులో ఉన్నాయి. 2020-21 లో 6 వేలు, 2022-23 లో 4,933, 2024-25 లో 3,853 మంది పసిపిల్లలు చనిపోయారు. ఏ జిల్లాలో చూసిన సరే దాదాపు 2 వందల వరకు పిల్లలు చనిపోయిన పరిస్థితి వుందని అన్నారు.న్యూయార్క్, డల్లాస్ చేస్తామన్న హైదరాబాద్ లో గతేడాది 1046 మంది పిల్లలు చనిపోయారు. అత్యంత హృదయ విదారకమైన సంఘటనలు ఈ నివేదికలో ఉన్నాయి . వైద్యానికి 10 శాతం బడ్జెట్ ఇస్తామని చెప్పి 5 శాతం మాత్రమే ఇస్తున్నారు. గతేడాది 13, 192 కోట్లు కేటాయిస్తే 9, 242 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ప్రభుత్వం 22 రూపాయలు ఖర్చు చేస్తే అందులో రూపాయి మాత్రమే వైద్యానికి ఇస్తున్నారు. కేటాయించిన బడ్జెట్ లోనే 3 వేల కోట్లు వాడలేదు. కానీ ఆ తర్వాత మళ్లీ 1900 కోట్లు కేటాయించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వాన్ని కాగ్ కడిగిపారేసింది. ఉన్న వాటిని ఖర్చు చేయకుండా మళ్లీ కేటాయింపులు ఎలా చేస్తారని ప్రశ్నించారు.రాష్ట్రంలో 11 హెల్త్ స్కీమ్ లు ఉంటే 7 హెల్త్ స్కీమ్ లకు సున్నా బడ్జెట్ కేటాయించారు. ఆరోగ్యశ్రీ కి సంబంధించి 5 వందల కోట్లు బకాయిలు అలాగే పెండింగ్ లో ఉన్నాయి. నిమ్స్ లో ముఖ్యమంత్రి చెబితే గానీ బెడ్ దొరికే పరిస్థితి లేదు. సర్జరీ కావాలంటే దాదాపు 7 నెలల సమయం వేచి చూడాల్సిన పరిస్థితి ఉంది. నీలోఫర్ హాస్పిటల్ లో 2 వందల శాతం బెడ్ ఆక్యుపెన్సీ ఉంటోంది. డాక్టర్లు, వైద్య సిబ్బంది శక్తికి మించి పనిచేస్తున్నారు. కలెక్టర్లు ఎందుకు ప్రభుత్వ హాస్పిటల్స్, హాస్టళ్లను విజిట్ చేయటం లేదని ప్రశ్నిస్తున్నా. చిన్న జిల్లాలే కదా? మీరు విజిట్ చేస్తే పరిస్థితి మారుతుంది కదా? ఈ ప్రభుత్వానికి పరిపాలన చేతకాకపోతే పక్కకు తప్పుకోండి. ఇంత మంది పిల్లలు చనిపోతే కనీసం మానవత్వం లేదా? ఆరోగ్యశ్రీకి 7 వందల కోట్లు కేటాయిస్తే 140 కోట్లు మాత్రమే ఖర్చుచేశారు. రిమ్స్ ఘటన జరగటంతో హెల్త్ మినిస్టర్ ఆదిలాబాద్ వెళ్లారు.. కానీ గత మూడేళ్లలో ఎప్పుడు ఆయన ఆదిలాబాద్ జిల్లా కే వెళ్లలేదని అన్నారు.రిమ్స్ హాస్పిటల్ లో చాలా దారుణంగా పరిస్థితులు ఉన్నాయి. ప్రతిపక్షాలు, మంత్రులు వెళ్తున్న ఈ సమయంలో కూడా హాస్పిటల్ లో పరిస్థితులు అలాగే ఉన్నాయి. పైగా వచ్చిన రోజు హెలికాప్టర్ లో ఇంధనం అయిపోందని గొడవపడ్డాడే తప్ప..ప్రజల కోసం కలెక్టర్ తో మాట్లాడలేదు. ఇక నుంచి మేము ప్రతి జిల్లాలో గవర్నమెంట్ హాస్పిటల్ కు వెళ్తాం. మీ ప్రాంతంలో ఉన్న ప్రతి హాస్పిటల్ కు వెళ్లి అక్కడ పరిస్థితులను ఫోటోలు తీసి ప్రశ్నించాలని ప్రజలను, యువతను కోరుతున్నా. ఈ ప్రభుత్వం తోలు తీసైనా సరే పరిస్థితులను మనమే బాగుచేసుకుందాం. ఆడపిల్లల ఆరోగ్యం కూడా క్షీణిస్తోంది. శానిటరీ ప్యాడ్స్ పడేసేందుకు కూడా జాగ లేని పరిస్థితి ఉంది. రాష్ట్రంలో చాలా స్కూళ్లలో బాత్ రూమ్ లు కూడా లేని పరిస్థితి ఉంది. టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వెళ్లి స్కూళ్లలో చూడండి. బాత్ రూమ్ లు లేని స్కూల్స్ ఉంటే మనమే చందా వేసుకొని కట్టిద్దాం. ఐటీడీఏలో 3 వందల కోట్లు ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం వాడుకోవటం లేదు. రేవంత్ రెడ్డిది చేతగానీ, ఫెయిల్యూర్ సర్కార్ . విద్య, వైద్యం మీద ఫోకస్ చేస్తూ ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటిస్తున్నాం.నా ఫామ్ హౌస్ లో గజం భూమి కూడా కబ్జా ల్యాండ్ లేదు. ఎఫ్టీఎల్ లో కూడా లేదు. చట్టానికి లోబడే ప్రతి పైసా సంపాదించుకున్నాను. భవిష్యత్ లోనూ అలాగే ఉంటాను. అఫిడవిట్ లో ఉన్న దానికన్నా రూపాయి ఎక్కువ చూపించినా వారికే ఆ ఆస్తి ఇచ్చేస్తాను. ఈ ముఖ్యమంత్రి పరిపాలన చేతకాక డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడని ఆరోపించారు.

సునీల్ బన్సాల్ ఫిర్ ఆగయా...



హైదరాబాద్, : తెలంగాణ బీజేపీ రాజకీయాల్లో అధిష్టానం కీలక అడుగు వేసింది. రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా సీనియర్ వ్యూహకర్త సునీల్ బన్సల్‌నే మళ్లీ నియమిస్తూ, ఆయనకు సహకారంగా ఇద్దరు సహ ఇన్‌ఛార్జులను కూడా రంగంలోకి దించింది. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో ఏకంగా 8 పార్లమెంట్ స్థానాలను గెలుచుకోవడమే కాకుండా, దాదాపు 35 శాతానికి పైగా ఓట్ షేర్ సాధించి కమలదళం చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. ఈ గెలుపు ఇచ్చిన ఊపుతో, రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్‌కు ఏకైక ప్రత్యామ్నాయం తామేనన్న భావనను ప్రజల్లో బలంగా నాటడమే ప్రాథమిక లక్ష్యంగా బన్సల్ నాయకత్వంలో కొత్త టీమ్ రంగంలోకి దిగుతోంది.ప్రస్తుతం తెలంగాణ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. దశాబ్ద కాలం పాటు రాష్ట్రాన్ని ఏలిన ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ వరుస పరాజయాలు, నాయకుల వలసలు, అంతర్గత సంక్షోభంతో తీవ్రంగా కొట్టుమిట్టాడుతోంది. క్షేత్రస్థాయిలో ఉన్న సొంత కేడర్‌ను కాపాడుకునేందుకు ఆ పార్టీ గులాబీ అధినేతలు ఆపసోపాలు పడుతున్నారు. ఈ రాజకీయ శూన్యతను పూర్తిగా వాడుకుని, బీఆర్ఎస్ ఆక్రమించి ఉన్న ద్వితీయ స్థానాన్ని తమ వశం చేసుకోవడం బన్సల్ టీమ్ ముందున్న అత్యంత ప్రధానమైన టాస్క్. తెలంగాణలో రాజకీయ పోరును ఇకపై కాంగ్రెస్ లబ బీజేపీ గా మార్చడమే వారి అసలైన వ్యూహం. ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రంలో బీజేపీని అట్టడుగు స్థాయి నుంచి విజయతీరాలకు చేర్చడంలో సునీల్ బన్సల్ పాత్ర అత్యంత కీలకం. బూత్ స్థాయి నెట్‌వర్క్ నిర్వహణలో మరియు ఆర్గానైజేషనల్ ప్లానింగ్‌లో ఆయన దిట్ట. గ్రౌండ్ లెవల్ పట్టును పెంచేందుకు ఆయన సమగ్ర కార్యాచరణను సిద్ధం చేయాల్సి ఉంది. స్థానిక సంస్థల్లో బీజేపీ జెండా ఎగురవేస్తేనే, రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీకి గ్రామీణ ప్రాంతాల్లో బలమైన పునాది ఏర్పడుతుందని కమలనాథులు భావిస్తున్నారు.అయితే బన్సల్ ముందున్న బాట అంత సులువేమీ కాదు. పార్లమెంట్ ఎన్నికల నాటి ప్రధాని మోదీ హవా, స్థానిక ఎన్నికలు లేదా అసెంబ్లీ పోరులో ఒకేలా పనిచేయదు. పైగా క్షేత్రస్థాయిలో బీజేపీకి బలమైన క్లస్టర్ నాయకత్వం ఉన్నప్పటికీ, వివిధ జిల్లాల్లో పార్టీ విభేదాలు, ముఠా తత్వాలు ఇంకా సవాలుగానే ఉన్నాయి. సీనియర్లు, కొత్తగా చేరిన నేతల మధ్య సమన్వయం కుదర్చడం, పార్టీ ఐక్యతను చాటడం బన్సల్ ఇద్దరు సహ ఇన్‌ఛార్జులతో కలిసి అధిగమించాల్సిన అతిపెద్ద పరిమితి. బీజేపీకి రాబోయే ఒక సంవత్సరం అత్యంత కీలకమైన టైమ్ విండో. వచ్చే ఏడాది కాలంలో పార్టీ తన శ్రేణులను ఏకీకృతం చేసి, నిరసనలతో ప్రజల్లో ఉంటూ పుంజుకోకపోతే, తెలంగాణ రేసులో నిలవడం కష్టమవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే హామీలు, పాలనా విధానాలను గట్టిగా ప్రశ్నిస్తూనే, బీఆర్ఎస్ స్పేస్‌ను సొంతం చేసుకోగలిగితేనే బీజేపీకి భవిష్యత్తు ఉంటుంది. లేనిపక్షంలో మళ్లీ ప్రాంతీయ సమీకరణాలు పుంజుకునే అవకాశం ఉంటుంది.బీఆర్ఎస్ పని అయిపోయిందని, కాంగ్రెస్‌కు డెరెక్ట్ టార్గెట్ బీజేపీనే అని బీజేపీ కేడర్ ట్రెండ్ చేస్తుంటే, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వేరు, లోకల్ బాడీ ఎన్నికల ఫలితాలు వేరని ప్రత్యర్థి పార్టీలు కౌంటర్ ఇస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ, సునీల్ బన్సల్ రీ-ఎంట్రీతో తెలంగాణ బీజేపీకి సరికొత్త పొలిటికల్ బూస్టర్ డోస్ లభించిందనడంలో సందేహం లేదు. కానీ బీజేపీ నాయకులు ఎంత మేర ఉపయోగించుకుంటారన్నదే కీలకం.

కొత్త నేతల కోసం పార్టీల ఎదురుచూపులు..!

విజయవాడ, : ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకవైపు వైసీపీలో నాయకత్వాన్ని ప్రశంసించే వారు కొందరైతే, క్షేత్రస్థాయిలో కష్టపడి పని చేసే వారు మరో వర్గంగా కనిపిస్తున్నారు. అదే పరిస్థితి టీడీపీ లో కూడా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురించి, మంత్రి నారా లోకేష్ గురించి ఎక్కువగా పొగిడే నాయకులు ఒకవైపు ఉంటే, నిశ్శబ్దంగా పని చేసే వారు మరోవైపు ఉన్నారుఇటీవల చంద్రబాబు నాయుడు కూడా ఈ విషయంపై స్పందిస్తూ, మాటలకంటే పని చేసే వారినే పార్టీ గుర్తిస్తుందని స్పష్టం చేశారు. మీడియా ముందువిమర్శలు చేయడం, ప్రత్యర్థి పార్టీలపై దాడి చేయడం ద్వారా మైలేజ్ పొందే ప్రయత్నాలను ఆయన తప్పుపట్టారు. ఇదే సమయంలో వైసీపీ)లో ఇలాంటి మందలింపులు బయటకు రావడం లేదు అనే అభిప్రాయం వినిపిస్తోంది. ఇక దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన అంశం కూడా ఇప్పుడు కీలకంగా మారింది. దాదాపు 50 శాతం వరకు నియోజకవర్గాలు పెరిగే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా సుమారు 88 అసెంబ్లీ స్థానాలు, 12 పార్లమెంట్ స్థానాలు పెరిగే అవకాశముందని వార్తలు వస్తున్నాయి. ఈ మార్పుల నేపథ్యంలో పార్టీలకు కొత్త నాయకుల అవసరం తప్పనిసరిగా మారింది.అయితే ఇక్కడే అసలు సమస్య కనిపిస్తోంది. బాగా చదువుకున్న నాయకులను ఎంపిక చేయాలని అనుకుంటే, అలాంటి వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది. మరోవైపు సాధారణ స్థాయి నాయకులు ఉన్నా, వారిలో సామర్థ్యం ఎంత అనే ప్రశ్న ముందుకు వస్తోంది. కేవలం పొగడ్తలు చెప్పే వారిని ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని విశ్లేషకులు భావి స్తున్నారు. క్షేత్రస్థాయిలో జెండా మోస్తూ పని చేసే కార్యకర్తలకు అవకాశాలు ఇవ్వాలనే ఆలోచన కూడా ఉంది. కానీ అక్కడ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇచ్చే సిఫారసులు కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ కారణంగా సరైన వ్యక్తిని ఎంపిక చేయడం పార్టీలకు సవాల్‌గా మారింది. ప్రతి నియోజకవర్గంలో పరిస్థితులు ఒకేలా లేకపోవడం కూడా సమస్యను పెంచుతోంది.కొన్ని జిల్లాల్లో నాయకుల సంఖ్య ఎక్కువగా ఉండగా, మరికొన్ని ప్రాంతాల్లో సరైన నాయకత్వం కొరతగా ఉంది. ఈ అసమతుల్యత కారణంగా పార్టీలకు నిర్ణయాలు తీసుకోవడం కష్టం అవుతోంది. భవిష్యత్తులో బలమైన నాయకత్వం అవసరం పెరుగుతుందని స్పష్టంగా కనిపిస్తోంది. మొత్తంగా చూస్తే, రాజకీయ పార్టీలకు ప్రస్తుతం నాయకుల ఎంపిక ఒక కీలక పరీక్షగా మారింది. సరైన వ్యక్తులను గుర్తించి అవకాశాలు ఇవ్వడం ద్వారా మాత్రమే భవిష్యత్తులో విజయాన్ని సాధించగలవు. ఇంకా రెండు సంవత్సరాల సమయం ఉన్న నేపథ్యంలో, నాయకులు తమ సామర్థ్యాన్ని నిరూపించుకునే అవకాశం ఉంది. అదే సమయంలో పార్టీలు కూడా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

నవంబర్ రెండోవారంలో కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ

-2027 వర్షాకాలానికి ముందే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పనులు పూర్తి

-భద్రత, నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు -జాతీయ సాంకేతిక సంస్థల సూచనల మేరకే పనులు - మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, : కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల సమగ్ర పునరుద్ధరణ పనులను నవంబర్ రెండోవారంలో ప్రారంభించి, 2027 వర్షాకాలానికి ముందే పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు.మూడు బ్యారేజీల భద్రతను పటిష్టం చేయడంతోపాటు వాటి నిర్వహణ సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించేందుకు అవసరమైన డిజైన్లను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిందని తెలిపారు. హైదరాబాద్ బేగంపేట లోకి కుందన్ బాగ్ లో ఉన్న తన అధికారిక క్యాంపు కార్యాలయంలో శనివారం నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లతో బ్యారేజీల పునరుద్ధరణ ప్రతిపాదనలపై మంత్రి సమీక్ష నిర్వహించారు.ప్రాజెక్టు డిజైనర్ రూపొందించిన పునరుద్ధరణ ప్రణాళికలో గ్రౌటింగ్ ద్వారా పునాదులను బలోపేతం చేయడం, స్టిల్లింగ్ బేసిన్లను పొడిగించడం, కొత్తగా కట్-ఆఫ్ వాల్స్ నిర్మించడం వంటి కీలక పనులు ఉన్నాయని మంత్రి తెలిపారు. వరద ప్రవాహ వేగాన్ని నియంత్రించే ఏర్పాట్లలో ఉన్న లోపాలను సరిచేయడంతోపాటు పునాదుల స్థిరత్వాన్ని పెంచడం, పునాదుల కింద నీటి చొరబాటును అరికట్టడం ఈ పనుల ప్రధాన ఉద్దేశమని వివరించారు.జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ)తోపాటు ఇతర నిపుణుల కమిటీలు వ్యక్తం చేసిన అభ్యంతరాలు, సూచనలను పరిగణనలోకి తీసుకొని పునరుద్ధరణ ప్రణాళికను రూపొందించినట్లు మంత్రి వెల్లడించారు.“బ్యారేజీల నిర్మాణ భద్రత, పునరుద్ధరణ పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. శాస్త్రీయ అధ్యయనాలు, జాతీయ స్థాయి సాంకేతిక సంస్థల సిఫార్సుల ఆధారంగానే ప్రతి పని జరుగుతుంది” అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.ప్రతిపాదిత డిజైన్లను పుణేలోని కేంద్ర జల, విద్యుత్ పరిశోధనా కేంద్రం (సీడబ్ల్యూపీఆర్ఎస్)లో కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ నమూనాల ద్వారా పరీక్షిస్తున్నట్లు తెలిపారు. వివిధ స్థాయిల్లో వరద ప్రవాహం ఉన్నప్పుడు బ్యారేజీల వద్ద నీటి ప్రవాహ తీరు ఎలా ఉంటుందో, ప్రతిపాదించిన చర్యలు ఎంత సమర్థంగా పనిచేస్తాయో ఈ పరీక్షల ద్వారా నిర్ధారిస్తారని చెప్పారు.ఖరారు చేసిన డిజైన్లను అక్టోబర్ 5న న్యూఢిల్లీలో కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలోని సాంకేతిక పర్యవేక్షణ కమిటీ ముందు ఉంచనున్నట్లు మంత్రి వెల్లడించారు. కమిటీ నిపుణులు వాటిని పరిశీలించి అవసరమైన సూచనలు, సిఫార్సులు చేస్తారని తెలిపారు. సాంకేతిక అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను ఏకకాలంలో పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పునరుద్ధరణ పనులకు సంబంధించిన సమగ్ర వ్యయ అంచనాలను నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ సిద్ధం చేస్తోందని చెప్పారు. ప్రభుత్వ అనుమతి కోసం అవసరమైన కాంట్రాక్టు విధానాన్ని కూడా ఖరారు చేస్తున్నట్లు తెలిపారు.డిజైన్లకు అనుమతి లభించిన వెంటనే టెండర్లను పిలిచి, పనులను అప్పగించేలా మొత్తం ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. పనుల అమలులో కఠినమైన నాణ్యతా ప్రమాణాలు, స్వతంత్ర పరీక్షలు, స్పష్టమైన కాలవరిమితులు ఉండాలని ఆదేశించారు. నిర్ణీత గడువులో పనులు పూర్తయ్యేలా ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా, సాంకేతికంగా పటిష్టమైన, దీర్ఘకాలం మన్నే విధానాలతో మూడు బ్యారేజీలను పునరుద్ధరించడమే ప్రభుత్వ లక్ష్యమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.“పునరుద్ధరణ పనులు పూర్తయి, జాతీయ సాంకేతిక సంస్థల నుంచి అవసరమైన భద్రతా అనుమతులు వచ్చిన తర్వాతే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తిరిగి నిర్వహణలోకి తీసుకొస్తాం” అని మంత్రి తేల్చిచెప్పారు.డిజైన్ల పరిశీలన నుంచి టెండర్లు, పనుల అమలు, తుది భద్రతా ధ్రువీకరణ వరకు ప్రతి దశను పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్‌డీఎస్‌ఏ ఆదేశాలను పూర్తిస్థాయిలో పాటిస్తూ, ప్రతి దశను నిపుణుల పరిశీలనకు లోబడి నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ సమీక్షలో నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఉన్నతాధికారులు, కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ కార్యక్రమంతో సంబంధం ఉన్న ఇంజినీర్లు పాల్గొన్నారు.

గొల్ల కురుమల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: మంత్రి వాకిటి శ్రీహరి



కరీంనగర్ : గొల్ల కురుమల సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి అభివృద్ధికి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని పశు సంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. కరీంనగర్ జిల్లా పద్మ నగర్ లోని ఇందిరా గార్డెన్స్ లో శనివారం ఏర్పాటు చేసిన కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఇదే కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెలు, మేకల బీమాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి పథకం ప్రారంభానికి శ్రీకారం చుట్టారు.ఈ సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ. గత ప్రభుత్వాలు గొల్ల కురుమలకు అనేక వాగ్దానాలు చేసి వారిని అభివృద్ధి చేసిన సందర్భం లేదని అన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కులవృత్తిదారులను ప్రోత్సహిస్తుందని, వారిని అన్ని రంగాల్లో ముందుంచేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.గొల్ల కురుమలు జీవాలను మేపేందుకు నెలల తరబడి వలస వెళ్తారని, ఈ సమయంలో వారికి అనేక ప్రమాదాలు వచ్చి ఉంటాయని తెలిపారు. గొర్రెలతో పాటు పెంపకం దారులకు తగిన బీమా కల్పించేలా చూస్తామని తెలిపారు. ఏడాదికి కేవలం 13 రూపాయలు చెల్లించి ఒక గొర్రె లేదా మేకకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలిపారు. మిగతా సొమ్ము ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. ప్రతి శనివారం హైదరాబాద్ కూ ఇతర రాష్ట్రాల నుండి వేలకొద్దీ గొర్రెలు మేకలు అమ్మకానికి వస్తాయని తెలిపారు. తెలంగాణలోనూ ఈ దిశగా పెంపకం దారులు ఉత్పత్తిని పెంచాలని సూచించారు. గొర్రెల పెంపకం దారులపై ఉన్న రుణాల మాఫీకి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా అవినీతికి ఆస్కారం లేకుండా విజిలెన్స్ సహకారంతో గొర్రెల పెంపకం దారులకు మరిన్ని పథకాలు అమలు చేస్తామని అన్నారు. తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, తర్వాత తరం మరింత అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాలని సూచించారు.

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాలకు, కులవృత్తిదారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 750 వరకు గొల్ల కురుమల సహకార సంఘాలు 3200 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవం చేసుకోవడం అభినందనీయమని అన్నారు. అనేకమంది సభ్యులు 55 సంవత్సరాలకు పింఛన్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నారని తెలిపారు. కులవృత్తిదారులందరికీ 55 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాల్సిందిగా ప్రతిపాదిస్తామని తెలిపారు. ఇందిరమ్మ బీమా పథకంలో భాగంగా కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల బీమాకు కేబినెట్ ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. గొర్రెల పెంపకానికి ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను సంఘాలకు కేటాయించాల్సిందిగా చర్యలు తీసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరిని కోరారు. ఎన్ సి డి సి రుణాన్ని మాఫీ చేయాల్సిందిగా ముఖ్యమంత్రి ముందు ప్రత

శక్తివంతమైన ఈ పానీయం తీసుకుంటే..




నడవలేని వాళ్ళు కూడా పరుగులు పెడతారు

శక్తివంతమైన ఈ పానీయం మీరు రోజూ తీసుకుంటే వయస్సు పై బడి నడవలేని వాళ్ళు కూడా పరుగులు పెడతారు. అయితే మీరు దీనిని ఉదయం ఖాళీ కడుపుతో కానీ రాత్రి భోజనం చేసిన తర్వాత గోరువెచ్చగా తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. శక్తివంతమైన ఈ పానీయం మీరు రోజూ తీసుకుంటే వయస్సు పై బడి నడవలేని వాళ్ళు కూడా పరుగులు పెడతారు. అయితే మీరు దీనిని ఉదయం ఖాళీ కడుపుతో కానీ రాత్రి భోజనం చేసిన తర్వాత గోరువెచ్చగా తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. దీనిని ఎలా తయారు చేయాలో ఇక్కడ చదివి తెలుసుకుందాం. ఆరోగ్యకరమైన దాల్చిన చెక్క పానీయానికి కావాల్సిన పదార్థాలు : రెండు గ్లాసులు నీరు, మూడు నల్ల యాలకులు, ఒక దాల్చిన చెక్క, 5 నుంచి 6 లవంగాలు, ఒక టేబుల్ స్పూన్ తేనె, ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసంను తీసుకోవాలి. దీనిని మీరు సరైన కొలతలతో చేసి తాగితే అన్ని వేళలా ఆరోగ్యంగా ఉంటారు. ఆరోగ్యకరమైన దాల్చిన చెక్క పానీయం తయారీ విధానం : ముందుగా ఒక పాత్రలో రెండు గ్లాసుల నీరు పోయాలి. ఆ తర్వాత దీనిలో నల్ల యాలకులను కూడా వేసి ఈ నీటిలో వేయాలి.

ఇంకా దీనిలో దాల్చిన చెక్క, నాలుగు లవంగాలు కూడా వేయాలి. ఇలా వేసిన తర్వాత మంటపై కనీసం 10 నిమిషాల పాటు బాగా మరిగించాలి. ఆరోగ్యకరమైన దాల్చిన చెక్క పానీయం తయారీ విధానం : అయితే మీరు దీనిలో ఒక గ్లాస్ నీళ్లు పోసి మరిగిస్తే తాగడానికి రుచిగా ఉంటుంది.

ఆ తర్వాత స్టవ్ ఆఫ్ చేసి 10 నిమిషాల పాటు మూతపెట్టి పక్కన పెట్టాలి. ఇక కొద్దీ సేపటి తర్వాత వడకట్టి వీటిని గోరువెచ్చగా తాగాలి. ఆరోగ్యకరమైన దాల్చిన చెక్క పానీయానికి కావాల్సిన పదార్థాలు : రెండు గ్లాసులు నీరు, మూడు నల్ల యాలకులు, ఒక దాల్చిన చెక్క, 5 నుంచి 6 లవంగాలు, ఒక టేబుల్ స్పూన్ తేనె, ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసంను తీసుకోవాలి. దీనిని మీరు సరైన కొలతలతో చేసి తాగితే అన్ని వేళలా ఆరోగ్యంగా ఉంటారు. అయితే ఇంకా టేస్ట్ కావాలంటే తేనె కలుపుకుని దీనిని తాగొచ్చు.

కేవలం రెండు ఆకులు చాలు భూమిపై దొరికే సంజీవని ఇదే..!



ఇంటి పెరట్లో ఈ మొక్క కచ్చితంగా మొక్కలలో వాము కూడా ఒకటి. చిన్న పిల్లలు ఉన్నవాళ్లు ఈ వాము మొక్కలు పెంచితే ఎన్నో సమస్యల నుంచి సులభంగా బయటపడతారు. ఇక వాము గింజలను మీ వంటకాలతో పాటు అనేక పానీయాలు తయారీలో కూడా వీటిని ఉపయోగిస్తారు. ఇంటి పెరట్లో ఈ మొక్క కచ్చితంగా మొక్కలలో వాము కూడా ఒకటి. చిన్న పిల్లలు ఉన్నవాళ్లు ఈ వాము మొక్కలు పెంచితే ఎన్నో సమస్యల నుంచి సులభంగా బయటపడతారు. ఇక వాము గింజలను మీ వంటకాలతో పాటు అనేక పానీయాలు తయారీలో కూడా వీటిని ఉపయోగిస్తారు.

చిన్న పిల్లలకు ఏది తిన్నా కూడా సరిగా అరగదు అలాంటి వాళ్ళకి ఈ వాము ఆకు గొప్ప ఔషధం. ఈ వాము ఆకు రసంలో కొద్దిగా తేనె కలిపి మీ పిల్లలకు తాగిస్తే ఇమ్యూనిటీ కూడా పెరుగుతుంది. ఇంకా దగ్గు, ఇన్ఫెక్షన్స్ వంటి వాటికీ కూడా ఇది చెక్ పెడుతుంది. ఈ వాము ఆకు నీరు మంచి నేచురల్ మెడిసిన్ అని చెప్పాలి. ఇంకా కాలిన గాయాలు, మచ్చలను కూడా ఈ వాము తగ్గేలా హెల్ప్ చేస్తుంది. ఇంకా దీనిలో యాంటీ సెప్టిక్ గుణాలు ఉంటాయి. ఇది గాయాలను త్వరగా తగ్గించడానికి సహాయపడుతుంది. ఈ ఆకులు తలనొప్పిని కూడా తగ్గిస్తాయి. ఇంకా ఇది మంచి ఔషధంగా పనిచేస్తుంది. ఈ రసాన్ని తీసి తలకు రాస్తే తలనొప్పి తగ్గుతుంది.

ప్రతి రోజు ఒక స్పూన్ తింటే.... అరికాళ్ల మంటలు పూర్తిగా పోతాయ్



ఏన్నో ఏళ్ళ నుంచి ఇబ్బంది పడుతున్న అరికాళ్ల మంటలు తగ్గాలంటే ఇవి తింటే చాలు. ఆరోగ్యాన్ని పెంచే వాటిలో ఇవి కూడా ఒకటి. అయితే ఈ తెల్లవి మనం వంటల్లో మాత్రమే ఉపయోగిస్తారు. కానీ, నల్లవి కూడా మంచివి. ఇవి ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఎందుకంటే, దీనిలో శరీరానికి ఉపయోగపడే పోషకాలు అన్నీ ఉంటాయి. మెదడు ఆరోగ్యం: నువ్వులు రోజ తినడం వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ఇంకా మెదడునులోని కండరాలను, కణాలను మంచిగా ఉంచుతుంది. ఇంకా రక్త ప్రసరణ సరిగ్గా జరుగుతుంది. మతిమరుపును కూడా పూర్తిగా తగ్గించి జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది. అలాగే, నాడీ వ్యవస్థ పని తీరు కూడా మెరుగుపడుతుంది. ఇమ్యూనిటీని చిటికెలో పెంచుతుంది: నువ్వుల్లో ఒకటి కాదు రెండు కాదు అనేక పోషకాలు ఉంటాయి. ఇంకా వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో ఇమ్యూనిటీ పెరిగి బలంగా తయారవుతారు. ఇతర అనారోగ్య సమస్యలు వచ్చినా వాటిని తట్టుకునే శక్తి పెరుగుతుంది. అంతేకాకుండా ఎలాంటి రోగాలు రానివ్వకుండా చేస్తుంది. ఈజీగా వీటితో బరువు తగ్గించుకోవచ్చు : నువ్వులతో చేసిన ఈ ఫుడ్స్ తినడం వల అధిక బరువు సమస్య నుంచి కూడా బయటపడతారు. ఇంకా ఊబకాయం సమస్య నుంచి కూడా బయట పడొచ్చు. ఎందుకంటే దీనిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది.కాబట్టి నువ్వులతో చేసిన ఫుడ్స్ తినడం అలవాటు చేసుకోండి.చెడుకు కొవ్వును తగ్గించుకోవచ్చు : నువ్వులను రోజూ తీసుకుంటే చెడుకు కొవ్వును తగ్గించుకోవచ్చు. కొద్దీ రోజుల్లోనే కొవ్వును కరుగుతుంది. బయట ఫుడ్స్ వల్ల బాడీలో చెడు కొవ్వు అనేది పేరుకుపోతుంది. దీని వలన షుగర్, బీపీ, గుండె సమస్యలు వంటివి రావచ్చు. కాబట్టి, చెడు కొవ్వును వీలైనంత వరకు కరిగించుకోవడం అవసరం.

ఇవి గుప్పెడు తింటే చాలు.. శరీరంలో బిగ్ మిరాకిల్ చూస్తారు



రోజు రోజుకు మారుతున్న మనిషి అలవాట్లలో ఆరోగ్యకరమైన ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వడమే మానేశారు. ఇలాంటి సమయంలో ఈ ఫుడ్స్ తీసుకుంటే చాలు. అలాంటి ఆహారాలలో, వాల్‌నట్ కూడా ఒకటి. ఇంకా దీనిలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ ఇ, మెగ్నీషియం, ప్రోటీన్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. రోజు రోజుకు మారుతున్న మనిషి అలవాట్లలో ఆరోగ్యకరమైన ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వడమే మానేశారు. ఇలాంటి సమయంలో ఈ ఫుడ్స్ తీసుకుంటే చాలు. అలాంటి ఆహారాలలో, వాల్‌నట్ కూడా ఒకటి. ఇంకా దీనిలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ ఇ, మెగ్నీషియం, ప్రోటీన్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. గుండె ఆరోగ్యానికి మంచిది: ఈ వాల్‌నట్స్‌లో శరీరానికి కావాల్సిన పోషకాలు ఎన్నో ఉన్నాయి. ఇంకా దీనిలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు యాంటీఆక్సిడెంట్లు గుండె పనితీరుకు కూడా హెల్ప్ చేస్తాయి.

వెంకీ మామా సినిమా నుంచి క్రేజీ అప్డేట్



విక్టరీ వెంకటేష్ హీరోగా, త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'ఆదర్శకుటుంబం'. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న ఈ చిత్రం ఇప్పటికే ఈ మూవీ నుంచి వచ్చిన ప్రతీ అప్డేట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకోగా.. తాజాగా వచ్చిన టీజర్‌తో సినిమాలో ఉన్న కామెడీ యాంగిల్‌ను పరిచయం చేశారు మేకర్స్. సాధారణ బ్యాంక్ ఎంప్లాయ్‌గా ఉండే వెంకీ.. తన భార్య అప్పుల బాధ తట్టుకోలేక విలవిల్లాడతాడు. అలాంటి వ్యక్తికి లాడరీ తగిలితే ఎలా ఉంటుంది అనే యాంగిల్‌కు కామెడీ జోడించి అద్భుతంగా ప్రజెంట్ చేశాడు త్రివిక్రమ్. ఈ క్రమంలోనే ఈ సినిమాకు సంబంధించి తాజాగా మరో క్రేజీ అప్డేట్ నెట్టింట దర్శనమిచ్చింది. ఈ మూవీలో శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా.. నారా రోహిత్, నివేథా పేతురాజ్, యువినా పార్థవి, రాజా ప్రైవల్ తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ ప్రాజెక్టులో క్రేజీ అండ్ బోల్డ్ బ్యూటీ డింపుల్ హయాతి కూడా భాగం అయినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా.. ఈ మూవీలో ఓ స్పెషల్ సాంగ్ కూడా ఉండబోతుండగా.. అందులో డింపుల్‌తో పాటు నివేథా పేతురాజ్ కూడా కనిపించనున్నారని తెలుస్తోంది. అయితే.. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

సినిమా ఉన్నంత కాలం ఆయన ఎప్పటికీ ఉంటారు



దివంగత నటుడు శ్రీహరి తనయుడు మేఘాంశ్ హీరోగా నటిస్తున్న చిత్రం 'ఆస్మాన్'. యువ దర్శకుడు రామ్ నందన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. కేవలం తెలుగులోనే కాకుండా తమిళ, కన్నడ, మలయాళ, అరబిక్ వంటి పలు భాషల్లో పాన్-ఇండియా రేంజ్‌లో ఈ సినిమా అత్యంత గ్రాండ్‌గా తెరకెక్కుతుండటం విశేషం. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా నుంచి టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ ఈవెంట్‌కు మంచు మనోజ్ గెస్ట్‌గా వచ్చి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'నా తమ్ముడు మేఘాంశ్ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌కు రావడం నాకెంతో సంతోషంగా ఉంది. ఆస్మన్ టీజర్ చూశాను చాలా బాగుంది. మనకు బాగా ప్రేమించే వాళ్లకు ఎప్పుడు సక్సెస్ రావాలి, లైఫ్‌లో మంచి పోజిషన్‌లో ఉండాలి అని కోకుంటాము. అలా నేను బలంగా కోరుకునే వారిలో నా తమ్ముడు మేఘాంశ్ ఒకడు. ఎందుకంటే మమ్మల్ని శ్రీహరి అంకుల్ ఎత్తుకుని పెంచారు. ఆ అనుభూతి ఎప్పటికీ మర్చిపోలేను. అలాగే తమ్ముడు (మేఘాన్స్) చిన్నప్పుడు నేను ఎత్తుకుని పెంచాను. శ్రీహరిగారి గురించి చెబుతుంటే ఇప్పటికీ కూడా నేను ఎమోషనల్ అవుతాను. అసలు నమ్మలేకపోతున్నాను ఆయన లేరు అని. కానీ, సినిమా ఉన్నంత కాలం రియల్ స్టార్ శ్రీహరి గారి పేరు ఎప్పటికీ ఉండిపోతుంది. ఈ ఈవెంట్‌కు మంచు మనోజ్ గెస్ట్‌గా వచ్చి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'నా తమ్ముడు మేఘాంశ్ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌కు రావడం నాకెంతో సంతోషంగా ఉంది. ఆస్మన్ టీజర్ చూశానుచాలా బాగుంది. మనకు బాగా ప్రేమించే వాళ్లకు ఎప్పుడు సక్సెస్ రావాలి, లైఫ్‌లో మంచి పోజిషన్‌లో ఉండాలి అని కోకుంటాము. అది మాత్రం నిజం. అలాగే ఆయన ప్రతి రూపం అయిన మేఘాన్స్ ఒక సక్సెస్‌ఫుల్‌తో ఈ రోజు మనముందుకు వచ్చి, సక్సెస్‌ఫుల్ సినిమా ఇవ్వబోతున్నాడని నేను కాన్ఫిడెంట్‌గా చెప్పగలుగుతున్నాను' అని చెప్పుకొచ్చాడు.

హాలీవుడ్‌లో రీమేక్ కానున్న విజయ్ సేతుపతి 'మహారాజ'



కోలీవుడ్ స్టార్ నటుడు విజయ్ సేతుపతి నటించిన సంచలన క్రైమ్ థ్రిల్లర్ 'మహారాజ' సినిమా తాజాగా ఒక అరుదైన ఘనత సాధించింది. తమిళ సినిమా చరిత్రలోనే తొలిసారిగా ఒక కోలీవుడ్ బ్లాక్‌బస్టర్ చిత్రం అఫీషియల్‌గా హాలీవుడ్‌లో రీమేక్ కాబోతుండటం విశేషం. 2024లో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్దే కాకుండా, చైనా మార్కెట్‌లోనూ సరికొత్త రికార్డులు సృష్టించింది. అక్కడ ఏకంగా సుమారు రూ. 91.65 కోట్ల భారీ వసూళ్లను సాధించడంతో పాటు, ఓటీటీలోనూ అద్భుతమైన ఆదరణను దక్కించుకుంది. చైనాలో సినిమా సాధించిన ఈ ఘన విజయాన్నే చూసి ఆకర్షితులైన ప్రముఖ హాలీవుడ్ ఫ్యాషన్ స్టూడియోస్ సంస్థ రీమేక్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. వచ్చే ఏడాదే ఈ సినిమా షూటింగ్ కూడా పట్టాలెక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే ఇందులో హాలీవుడ్ స్టార్ మాధ్యూ మెక్‌కోనాగీ ఈ రీమేక్‌లో నటిస్తారంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతున్నప్పటికీ, దీనిపై ఎలాంటి అధికారిక స్పష్టత రాలేదు.

కనిపించే చీకట్లో ఉన్నారు



కొండారు శ్రీనివాసరావు సమర్పణలో శ్రీ క్లీంకార సెల్యూలాయిడ్ బ్యానర్ మీద మేఘాంశ్ శ్రీహరి హీరోగా రామ్ నందన్ తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆస్మాన్'. తాజాగా మేఘాంశ్ శ్రీహరి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం టీజర్‌ను విడుదల చేశారు. 'మీరు ఇప్పుడు గొంగలి పురుగు దశలో ఉన్నారు.. అది దాటి సీతాకోక చిలుక దశలోకి మారాలి.. దానికి మార్గం నేనే.. మీరందరూ కూడా కనిపించే చీకట్లో ఉన్నారు.. అదే నిజం' అంటూ అద్భుతమైన డైలాగ్స్, హీరో వాయిస్ ఓవర్‌తో ఉన్న ఈ టీజర్ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. ఇక ఈ టీజర్‌లోని విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్, ఎమోషన్స్ అన్నీ కూడా ప్రేక్షకుల్ని కట్టి పడేసేలా ఉన్నాయి. అన్ని వర్గాల ఆడియెన్స్‌ని ఆకట్టుకునేలా కట్ చేసిన ఈ టీజర్‌లో హీరో మేఘాంశ్ శ్రీహరి సరికొత్తగా కనిపించారు. ప్రశాంత్ ఆర్ విహారి మ్యూజిక్, షోయబ్ కెమెరా వర్క్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఇక ఈ మూవీని తెలుగు, తమిళ, మలయాళం, కన్నడ, అరబిక్ భాషల్లో విడుదల చేయనున్నారు. మేఘాంశ్ శ్రీ హరి, రాయంచ, రవివర్మ, కమల్, కేశవ్ దీపక్, నిఖిల్, రాజశేఖర్, పద్మిని, ప్రేరణ గ్యాంగ్, సంతోష్, రమణ, కుమార్, సత్యరాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా- షోయబ్, ఆర్ట్ డైరెక్టర్ -మణికంఠ, సీఈవో- స్వప్న కొండారు, ఎడిటర్ ? నరేష్, సంగీత దర్శకుడు ? ప్రశాంత్ ఆర్ విహారి.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com